# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 | 12పేజీలు




## గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

- 13 కిలోల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్

సూర్య గొల్లపల్లి



2 లో..

# సమ్మక్క సారలమ్మల బంగారం...







- బెల్లం (బంగారం) మే అమ్మవారికి మొక్కు
- చల్లగా చూడాలని భక్తుల వేడుకోలు
- ఊపందుకున్న బెల్లం విక్రయాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఏ జాతరలో లేని విధంగా.. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో బంగారాన్ని బెల్లంగా పిలుస్తారు. ఇక్కడ తాము ఎంత బరువు ఉన్నామో చూసుకుని.. నిలువెత్తు బెల్లం(బంగారం) అమ్మవారికి మొక్కు కింద సమర్పించుకుంటారు భక్తులు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ బంగారాన్ని చూస్తారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్దకు వెళితే.. బంగారంతోనే నిండిపోయి కనిపిస్తుంది. ఈ సంప్రదాయం మొదటి నుంచి కొనసాగుతూనే ఉంది. అయితే ఇక్కడ బెల్లం బంగారంగా పిలిచేందుకు ఒక్కొక్కరు ఒక్కో కథ చెబుతుంటారు. ఎవరేం చెప్పినా.. అమ్మవార్లకు తృప్తిగా బెల్లాన్ని సమర్పిస్తే.. చల్లగా చూస్తుందని భక్తులు నమ్ముతుంటారు. మేడారం జాతరకు వెళ్లే.. భక్తుల్లో చాలామంది నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకుంటారు.తమ కోర్కెలు నెరవేరాలని మొక్కుకుంటారు.అయితే కొంతమంది నిలువెత్తు బంగారం మొక్కుకోకపోయినా.. అమ్మవార్ల గద్దెల వద్ద ఉన్న బెల్లాన్ని గుప్పెడు అయినా తీసుకెళ్తారు. తమకు మంచి జరుగుతుందని నమ్మకం.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం..

- ప్రాజెక్టుతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు
- అసెంబ్లీలో గలమెత్తిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగపరచరని గత ప్రభుత్వంపై నిప్పులు చెలరేగారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు, లక్ష్య కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై శనివారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసిన సంద ర్భంగా జరిగిన చర్చలో ఎమ్మెల్యే విజయ రమణరావు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ ఏట ఎంలా మార్చుకుందని, దోచుకుని దాచు కునేందుకే ప్రాజెక్టును ఇష్టాను సారంగా నిర్మించారని విమర్శి ంచారు. కట్టిన మూడేళ్లకు మేడిగడ్డ మేడిపండులా మా రిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం (మిగతా 2లో)

## దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

- రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- జిల్లా నేరసమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల.



జిల్లాలో దొంగతనాలను నివారించేందుకు పెట్రోలింగ్ వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధ్యక్షతన నేర సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలో నమోదు అయిన కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ కేసుల దర్యాప్తు లు, పురోగతిని సమీక్షించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్, ప్లాన్ ఆఫ్ యాక్షన్ దర్యాప్తు లో ఉండాలని, నేరస్తులకు చట్ట ప్రకారం పడే శిక్ష తప్పించుకోకుండా రికార్డుల నిర్వహణ, సాక్ష్యాధారాల సేకరణ ఉండాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్‌కవచ్చే ఫిర్యాదులపై తక్షణవే మిగతా2లో)



## పంటలకు మద్దతు ధర కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

సూర్య జగిత్యాల

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం కాంగ్రెసు తోనే సాధ్యమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం సారంగాపూర్ పాక్స్ చైర్మన్ నర్సింహారెడ్డి, లక్ష్మీదేవి పల్లి ఎంపిటీసీ మమత తో పాటు మరో (మిగతా 2లో)

# దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పందించి వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన ముఖ్యమైన కేసుల పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. జిల్లాలో చోటుచేసుకుంటున్న దొంగతనాలపై పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని, అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు.గ్రామాల్లో, పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని , బస్టాండ్లలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విసిబుల్ పోలీసింగ్ లో నిఘా ఉంచాలని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపట్టవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై భారీ కేడ్స్,కోన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు ,వాహనాల తనిఖీ లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో గంజాయి, మతుపదార్థాల రవాణాపై దృష్టి పెట్టి నిఘా కఠినతరం చేయాలని, అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం, మతుపదార్థాల వలన కలుగే అనార్థాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అధనవు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి,మహేష్ బాబు, సి.ఐ లు ,ఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

50 మంది, లచ్చక్క పేట గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ లో చేరిన వారికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని చెప్పారు. సారంగాపూర్ ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కొండ్ర మల్ల రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. సారంగాపూర్, బీర్పూర్ మండలాలకు సాగు నీరు, తాగునీరు సమకుర్చుతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. యూ పీ ఏ పాలనలో రైతాంగాన్ని రుణ విముక్తులను చేసెందుకు ఏక మొత్తంగా లక్ష రుణ మాఫీ చేశామని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేశామని అన్నారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం ఆధారం అయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాబోయే కాలంలో 2 లక్షల రుణ మాఫీ చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికే మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రు.500 లకే సిలిండర్ గ్యాస్, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేసేందుకు కాంగ్రెస్ సంకల్పించి, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని కనీస మద్దతు ధర కల్పించినా, చట్టబద్ధత కల్పించకపోవడంతో, మద్దతు ధర పొందలేకపోవడంతో రాజకీయాలకు అతీతంగా రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్నారని అన్నారు. కనీస మద్దతు ధర కల్పించడం, మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసానిచ్చారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

**సూర్య, గొల్లపల్లి**

గంజాయి తరలిస్తున్న ముఠాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీసులు పట్టుకున్నారని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల జిల్లలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఆద్వర్యంలో, ధర్మపురి సీ ఐ రామ్ నరసింహా రెడ్డి , గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ సిబ్బందితో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందితులను శనివారం పట్టుకున్నారని తెలిపారు. జగిత్యాల డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపెల్లి లక్ష్మన్ , దొమ్మటి కార్తీక్ గంజాయి తాగుటకు బానిస అయ్యారని ఖర్చులకు డబ్బులు లేకపోవడంవలన, గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని, ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు తీర్చుకుంటు, జల్సాలు చేయవచ్చని నిందితులు నిర్ణయించుకున్నారు. గంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు పెగడపెల్లి కి చెందినా అజయ్ ఒడిస్సా రాష్ట్రాములో నూకరాజు అనే వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని, అతని వద్ద గంజాయి తీసుకొని వస్తే మనం వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకున్దామని అజయ్ చెప్పి, నూకరాజు అడ్రస్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు. నిందితులు పల్సర్ బైక్ పై వెళ్లి ఒడిస్సా లో నూకరాజును కలువగా, నూకరాజు గంజాయి 13.24 కిలోలు, చరాస్ 40 గ్రాముల అట్టి వాటిని బ్యాగులో వేసుకొని, అక్కడే పడుకొని బైక్ మీద భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ కి వస్తుండగా సాయంత్రం చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్దకు రాగేనే నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి 13.24 కిలోల గంజాయి, 40 గ్రామ్స్ చరాస్, రెండు సెల్ ఫోన్లు , ఒక పల్సర్ బైక్ ని స్వాదీనపర్చుకున్నామని వివరించారు. స్వాదీన పరచుకున్న గంజాయి , చెరాస్ రూ.2.65 లక్షల విలువ వుంటుందని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు.

**పట్టుపడిన నిందితులు**

మారంపెల్లి లక్ష్మన్ , గ్రామం బాలపల్లి, జగిత్యాల రూరల్ మండలం కాగా, 2. దొమ్మటి కార్తీక్ అబ్బాపూర్ గ్రామ0 మండలం గొల్లపల్లిలు పట్టుబడ్డారని మిగిలిన ఇద్దరు అజయ్ పెగడపల్లి నూకరాజు, ఒడిస్సాకు చెందిన ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులను పట్టుకొని గంజాయి 13.282 కిలోలను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా నోడల్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి , గొల్లపల్లి ఎస్సై చిర్ర.సతీష్, సిబ్బంది జె.వేణు, .హాలీం,.లక్ష్మన్, రమేష్, వేణు , సి డి ఆర్ వింగ్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినంది%శీ%చారు.

# సిరిసేడు శివాలయం చైర్మన్ గా కొండ విజయ్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామనికి చెందిన శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా కొండ విజయ్ ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నిక చేస్తూ నియామకపు పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిటీకి సూచించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ నియామకం చేసిన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కి, సిరిసేడు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గన్ను శ్రీకాంత్, ఆలయ ధర్మకర్తలుగా మురహరి నరేందర్, రేనుకుంట్ల సారయ్య, కోడం రజిత–శ్రీనివాస్, వేముల సుధాకర్ రెడ్డి, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు, ఇల్లందకుంట మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్గర్ పాషా, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్, భోగం సాయి రాం, చలపతి, కురిమిండ్ల చిరంజీవి,మరిగిద్ద మొగిలి, కొక్కుల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో సమ్మక్క – సారలమ్మ జాతర ఏర్పాట్లను శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం జాతర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతరకు వచ్చే ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు అన్ని రకముల వసతులు ఏర్పాటు చేశారని, విద్యుత్తు గాని, మంచి నీటి రోడ్లు పనులను పూర్తి చేశారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క – సారలమ్మ చైర్మన్ గడ్డం కుమార్, మాజీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, పోతిరెడ్డి పల్లె మాజీ సర్పంచ్ పంజాల అనూష సతీష్, మల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, సతీష్, దూలం సమ్మయ్య, సంధి సురేందర్ రెడ్డి, షాబుద్దీన్, కిరణ్, విద్యాసాగర్, మద్దుల ప్రశాంత్, పత్తి సమ్మిరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు ఎలా చేయాలో పనివారికి సూచించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డులకు దరఖాస్తులు సమర్పించాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి, ప్రతిభ కనబరిచిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందిస్తుందని, అర్హులైన వారు అవార్డుల కోసం ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.జిల్లాలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తులను tgsrcw@gmail.com మెయిల్ ద్వారా గాని, హార్డ్ కాపీని హైదరాబాద్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు, జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 114 లో గల మహిళ, పిల్లల, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ కార్యాలయంలో లేదా 9440852495 సెల్ నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాటి కేసిఆర్ సర్కార్ ప్రగల్భాలు పలికి ఆచరణలో చిత్తశుద్ధి చూపలేదన్నారు. అన్నారం బరాజ్ లీకేజీ, సుందిల్లకు బుంగ ఏర్పడడం కేసిఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని మండిపడ్డారు. పక్కనే ఉన్న మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల రైతులకు ఒక్క ఎకరాకు కూడా కాళేశ్వరం నీరు అందలేదన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించని అసమర్థ బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ కు పట్టం కట్టారని, ఓర్వలేక మాజీ సీఎం కేసిఆర్ ప్రస్థుత సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. నల్లగొండలో కేసిఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతికి, తప్పిదాలపై అప్పటి సీఎం, మంత్రి భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల రంగంపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలను తెలిపి ప్రజా పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. పెద్దపల్లి జిల్లా రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని వేడుకలను కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల పేద ప్రజల కోసం ఎన్నో బృహత్తరమైన పథకాలు తెచ్చినటువంటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి కో ఆప్షన్ సాబీర్, కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్,ఎంపీటీసీ తిరుపతి నాయక్,మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డవేని



మధు,మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర,మాజీ సర్పంచ్ వెల్దండి షర్మిల ప్రకాష్, జయ ప్రకాష్ రెడ్డి,దివ్య,రేణిగుంట రాజు,చాంద్ పాషా,సతీష్, సోమినేని తిరుపతి,చట్టు శ్రీను, తాండ్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలో..**

కొత్తపెల్లి మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వంద సంవత్సరాలు ఇలాగే పుట్టినరోజులు,, జరుపుకోవాలని మంచి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి జమీలుద్దీన్, కౌన్సిలర్లు మానుపాటి వేణుగోపాల్, గండు రాంబాబు,చింతల సత్యనారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు శెట్టిపల్లి ప్రభాకర్,ఏం డి ఫక్రుద్దీన్,టిఆర్ఎస్ నాయకులు ఎస్ కే బాబాగారు,కట్ల సుధాకర్,,గుండాల రమేష్, జైరిపోతుల శ్రీకాంత్,జేరిపోతుల శివకృష్ణ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు,



**చామనపల్లి గ్రామంలో..**

బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో చామనపల్లి గ్రామంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,పార్టీ గ్రామ అధ్యక్షులు గర్వంద శ్రీనివాస్ గౌడ్ మరియు చిన్న శ్యామ్ సుందర్ రెడ్డి, దావు రాజిరెడ్డి, పబ్బతి చిన్న రంగారెడ్డి, ఒళ్ళం సుదర్శన్ రెడ్డి,చంద్ర రెడ్డి, రాంరెడ్డి,దాసరి ఆంజనేయులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా తెలంగాణ చౌక్ లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో 70వ జన్మదినం పురస్కరించుకొని నగర మేయర్ వై. సునీల్ రావు, కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ 70 కేజీల భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు , పూల పండ్ల మొక్కలను పంపిణీ చేసినారు . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలము చింతకుంట గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు. వసుంధర భారత్ గ్యాస్ ఏజెన్సీ, బిజెపి జిల్లా నాయకులు జిట్టవేణి రేణు సమ్యూక్త అధ్వర్యంలో చింతకుంట గ్రామంలో 7 గురు మహిళలకు ఉచితంగా గ్యాస్ ను ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం కింద అందించినారు. అనంతరం బిజెపి జిల్లా నాయకులు జిట్టవేని రేణు మాట్లాడుతూ కేంద్ర%శీ%లోని బిజెపి ప్రభుత్వం గత కొంత కాలంగా పేద మహిళల వ%శీ%టిటి కష్టాలను తొలగించడానికి, పొగ నుండి వారి అరోగ్యాన్నీ కాపడడానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్, స్టౌవ్ లను అందిస్తున్నారు గతంలో చింతకుంట గ్రామంలో అర్హులైన మహిళలను గుర్తించి 200 కు పైగా ఉచిత గ్యాస్ కనెక్షన్ లను ఆ%శీ%దిచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుంధర భారత్ గ్యాస్ నిర్వాహకులు ఎడ్ల శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు కడార్ల రతన్ కుమార్, బిజెపి నాయకులు మెరుగు పర్శారామ్, వేముల అనిల్ , యువ ప్రశాంత్, దాసరి రవి, సత్తిరెడ్డి,సురేష్,రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్స్ అండర్ 14 సెలక్షన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తేదీ 18-02-2024రోజున ఉదయం 09గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారు తేదీ 21-02-2024నుండి 22-02-2024 రోజులలో సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే ఇన్స్టిట్యూట్ లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. 2010జనవరి నుంచి 2011డిసెంబర్ 31 లోపు జన్మించిన బాల బాలికలు ఇందులో పాల్గొనడానికి అర్హులు .వారి వెంట మున్సిపాలిటీ ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు, ఎంట్రీ ఫీజు 200/-తీసుకొని రాగలరని, ఇతర సమాచారం కోసం ఈ నెంబర్ కు 9100668474 సంప్రదించనీ తెలిపారు.

## అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ విద్యార్థికి స్కాలర్షిఫ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ గత సంవత్సరం చదివిన కుమారి రామంచ సుమసిత అత్యుత్తమ ర్యాంకుతో ఎన్.ఐ.టి వరంగల్ లో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ లో అడ్మిషన్ పొందడం జరిగినది. ప్రతి సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా ఇవ్వబడే స్కాలర్షిప్ ఇండియన్స్ బ్రైటెస్ట్ యూవర్ 2 లక్షల స్కాలర్షిప్కి ఎంపిక కావడం ప్రశంసనీయం, అభినందనీయమని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ గౌరవనీయులైన డా.వి. నరేందర్ రెడ్డి ఒక ప్రకటలో తెప్పారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా బూట్లు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని నగరంలోని గర్ల్స్ కాలేజ్ పక్కన ఉన్నటువంటి అనాథ పిల్లల స్కూల్లో నగర మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో ఉన్న విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమకారుడిగా, పది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతానికి ఎనలేని కృషి చేసిన కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా పిల్లలకు ఉపయోగపడే బూట్లు సాక్సులను పంపిణీ చేసి పిల్లలకు అందించడం జరిగింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా పని చేసిన పది సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని మరి సేవ చేసినటువంటి మహనీయుడు కేసీఆర్ వారి డెబ్బై వ పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారు ఇలాంటి జన్మదిన మహోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను, అష్ట ఐశ్వర్యాలను, సంపూర్ణ ఆయుష్షును ఇవ్వాలని కోరుకోవడం జరిగింది.

రానున్న రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే విధంగా శక్తిని ప్రసాదించాలని కెసిఆర్ ద్వారానే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష తెలంగాణ ప్రజలకు కేసిఆర్ అవసరం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్, ఎస్ కే యూసుఫ్, పెండ్యాల మహేష్, కింసారం తిరుపతి, కొత్తకొండ శ్రవణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట గాంధి చౌరస్తా లో బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్. టంగుటూరు రాజకుమార్. ఎస్. సి. కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను ప్రాణంగా పెట్టి పోరాటం చేసిన మహనీయులు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వైస్ చైర్మన్. దేశిని స్వప్న కోటి జమ్మికుంట కౌన్సిలర్లు. గాజుల భాస్కర్. దయ్యాల శ్రీనివాస్. శ్రీపతి నరేష్. టిఆర్ఎస్ నాయకులు. మనోహర్ రావు. లింగారావు. దిలీప్. భోగం వెంకటేష్. గుల్లి రమేష్. ముద్రగడ నవీన్. . బుర్ర శ్రీనివాస్. వీరస్వామి. రాజేష్. రాజేష్. జమీర్. మధుసూదనారెడ్డి. కోడం రాజు. జెకె. ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పూలే చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర శాసనసభలో సమగ్ర కుల గణనకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ చొప్ప దండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల బిసి సెల్ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, బిసి సంఘం నేతలు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ మాట్లాడుతూ బిసి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా బిసి సంఘ నాయకులు అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల రాజేందర్, గుర్రం రమేష్ గౌడ్, నాయకులు గుంటి స్వరూప, కడారి శంకర్, బాల కిషన్, కొత్తూరు మహేష్, నిజానపురం చందు, పెరుమాండ్ల రవి, సంబోజి సునీల్, సత్తు శ్రీనివాస్, ఈర్ల స్వామి, బూస భీమయ్య, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, కొలపురి శ్రీకాంత్, తోడేటి విద్యాసాగర్, కనుమల్ల రాజశేఖర్, రాజన్నల తిరుపతి, మారం శ్రీనివాస్ యాదవ్, నూనె శేఖర్, తాండ్ర వేణుగోపాల్, గుండేటి విజయ్, కళ్యానపు శ్రీనివాస్, పురం చింటు, నిట్టు వేణు తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర శాసనసభలో సమగ్ర కుల గణనకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అభినందనలు తెలియజేస్తూ నగరం లోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట గల జ్యోతిభా పూలే విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పాలాభిషేకం చేయడంతో పాటు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, జిల్లా, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, బోనాల శ్రీనివాస్, మల్యాల సుజిత్ కుమార్, శ్రావణ్ నాయక్, రామిడి రాజిరెడ్డి, బాల బద్రి శంకర్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్ ,హస్తపురం రమేష్, గంగుల దిలీప్ ,నెల్లి నరేష్ ,వెన్నమ రజిత రెడ్డి ,జ్యోతి రెడ్డి, హస్తపురం తిరుమల ,మాలోతు మహాలక్ష్మి, స్వప్నశ్రీ పొలాస వాసు ,కటకం కృష్ణ, ఆంజనేయులు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క పొలాస గ్రామ బిడ్డ

## - నెల 21 నుంచి 24 వరకు మేడారం సమ్మక్క -సారలమ్మ జాతర.

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో పేరు గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ఈనెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు పూజారులు ప్రకటించారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలు అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

సమ్మక్క జగిత్యాల జిల్లా పోలాస వాసియే

సమ్మక్క సారలమ్మ కు సంబంధించిన జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామస్తుల్లో వయోవృద్ధుల కథనం ఇలా ఉందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,సీనియర్ న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ప్రస్తుత జగిత్యాల రూరల్మండలం లోని పోలాస అప్పటి పొలవాసను 12వ శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు. (ఈ గ్రామంలో సమ్మక్క-సారలమ్మ ల గుడి ప్రాచీన కాలం నుంచి ఉంది)ఆ రాజు వేటకు వెళ్లినప్పుడు అక్కడ పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసి పాపను చూసి గ్రామానికి తీసుకు వచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు.ఆ పసిపాప గ్రామంలో అడుగు పెట్టినప్పటి నుంచి అన్ని శుభాలే జరిగాయి.యుక్త వయసు వచ్చిన సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజు తో వివాహం జరిగింది.పగిడిద్ద రాజు మేడ రాజుకు మేనల్లుడు.పగిడిద్దరాజు - సమ్మక్కలకు సారలమ్మ ,నాగులమ్మ కూతుర్లు. జంపన్న కుమారుడు గోవింద రాజులతో సారలమ్మకు పెళ్ళి చేశారు. మేడారం ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంటుంది.ఈ ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములను ఆక్రమించేందుకు కాకతీయ రాజు రుద్రదేవుడు మేడారం పై దండెత్తారు.మాగ శుద్ధ పౌర్ణమి నాడు కాకతీయుల శక్తికి పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు వీరమరణం పొందారు. శత్రువుల చేతికి చిక్కి చావడం ఇష్టం లేని జంపన్న అక్కడికి సమీపంలోని సంపెంగ వాగు లోకి దూకి మరణించాడు.అప్పటి నుంచి ఈ వాగుని జంపన్న వాగుగా పిలుస్తున్నారు. భర్త,కొడుకు, అల్లుడు, కూతురు ల మరణ వార్త విన్న సమ్మక్క ఆందోళ నకు లోను కాకుండా యుద్ధ భూమిలో వీరోచి తంగా పోరాడింది. సమ్మక్క ధాటికి తట్టుకోలేక శత్రు వర్గంలో ఒకడు వెనుక నుంచి బల్లెంతో బలంగా పొడిచిండు.తన రక్తంతో తడిస్తే ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండి పోతు0దనే ఉద్దేశ్యంతో తన గాయానికి కట్టుక ట్టుకొని శత్రువులను హతమార్చుతూ మేడారం సమీపంలో ఉన్న చిలుకల గుట్ట వైపు పోతూ మార్గ మద్యంలోనే అదృశ్యమైనది.గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగ వృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కన్పించింది.గిరిజనులు ఈ భరిణను సమ్మక్క గా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతరచేసు కుంటున్నారు .మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు.ఆ తరువాత సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొని పూజలు చేస్తారని హరి ఆశోక్ కుమార్ వివరించారు. రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర కొనసాగుతుంది.




## బెహ్రాన్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు బెహ్రాన్‌లోని అండాలస్ గార్డెన్ లో ఎన్నారై బీఆర్ఎస్ సభ్యులంతా కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా బెహ్రాన్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమములో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు చెన్నమనేని రాజేందర్, ఉత్కం కిరణ్ గౌడ్ , చిలుకూరి రాజలింగం, మరుపాక దేవయ్య , మారం పల్లి తరుణ్ , తిప్పారవేణి శ్రీనివాస్ , పల్లపు రవీందర్ బిఆర్ఎస్ నాయుకులు హాజరైన వారిలో వున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి

**- తహసిల్దార్ ఎం ఏ ఖయ్యూం.**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లీ పూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాల వార్షిక మహోత్సవ వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి వరకు ఘనంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహసిల్దార్ మహమ్మద్ ఖయ్యూం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని,ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆదిశగా పయనించి మంచి గుర్తింపు పొందాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో అర్ సీ వో గౌతమ్ రెడ్డి,వెంకట రమణ,మమత,ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ నూ సన్మానించిన పట్టణ కౌన్సిలర్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోకి నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మోహన్ ని శనివారం పట్టణ కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం కమిషనర్ మోహన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్, జక్రిపోతుల బాబు జున్ను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని మాడంపల్లి గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుజన్మదిన వేడుకలు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మొక్కను నాటి అనంతరంకేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రౌతు రవి వర్మ మాజీ ఉపసర్పంచ్ చీకట్ల అశోక్ బిఆర్ఎస్ నాయకులు ఎదులాపురం భూపతి చీకట్లరవీందర్ బాసవేణి విష్ణు ముదిగంటి కొండల్ రెడ్డి దిండు జగతి దొనకొండ కాంతయ్య కొత్తూరి రమేష్ గుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు

**సూర్య మల్యాల**



మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు.. గురువులు చూపించిన దారిలో వెళ్ళినట్లయితే వారు ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ, లెక్చరర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, లైబ్రేరియన్ల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొన్నం లక్ష్మీనారాయణ, అధ్యాపకులు వేనెపల్లి సంధ్య, మహమ్మద్ నవాబ్, యముల శ్రీనివాస్, పురాణం శ్రీధర్, గగడం రచన, బాసని నరేష్, దమ్మయ్య గారి శ్రీకాంత్, నగునూరి పూర్ణిమ, కేశవేని శ్రీనివాస్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య,రాయికల్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మది న వేడుకలు రాయికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లా డు తూ తెలంగాణ ఉద్యమకారుడుతెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు చంద్రశేఖర రావు నీ తెలంగాణ ప్రజలు ఎన్నడు మర్చిపోరు అని, ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తురుగా శ్రీధర్ రెడ్డి,వల్ల కొండ మహేష్,బిఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,నాయకులు పటేల్ శివ, రావిన్, వంశీకృష్ణ, సూర్య, వినోద్,శివ,రవితేజ ఇతరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జర్నలిస్ట్‌కు సేవా పురస్కార్ అవార్డు ప్రధానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, 10 టివి రిపోర్టర్ ఎం డి జహీర్ సేవా పురస్కార్ అవార్డ్ అందుకున్నారు. మేడిపల్లి లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం జీడ్స్ సేవా పురస్కార్ అవార్డ్-2024 కార్యక్రమం నిర్వహించారు. జర్నలిజం లో ఉత్తమ సేవలు అందించినందుకు జహీర్ కు ఈ అవార్డు దక్కింది. చల్మెడ లక్ష్మీ నరసింహారావు, జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావులు జహీర్ ను శాలువ తో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.జహీర్ అవార్డు అందుకోవడం పట్ల జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి , స్థానిక ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ గోస్కుల జలందర్ , ఎంపీపీ నక్క శంకరయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, ప్యాక్స్ ఛందోలి చైర్మన్ గందే వెంకట మాధవ్ రావ్ , వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, ఏ ఎం సి వైస్ ఛైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి , ప్యాక్స్ వైస్ ఛైర్మన్ నవ్వ తిరుపతి , పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరాంపెల్లి బాబు,జిల్లా , మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నేరేళ్ల గంగరెడ్డి, ఎరవేని రమేష్ , ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షుడు చింతం అశోక్ ,ఏ ఎం సి మాజీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి , రైతు బంధు జిల్లా డైరెక్టర్ అశోక్ రావు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,అవారి చందు ,సామల విరస్వామి, మ్యాదరి రమేష్ , మండల యూత్ కోఆర్డినేటర్ కసాని గంగాధర్ , ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామ శాఖ ల అధ్యక్షులు, రైతు బంధు సభ్యులు, పార్టీ లో వివిధ హోదా కల్గిన నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు కొల్వాయి శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, యూత్ మండల ప్రెసిడెంట్ గాజర్ల రాంచందర్ గౌడ్, మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామకిస్తు గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రమకిస్తు సతీష్, మాజీ సర్పంచులు చిక్రం మారుతి,చుంచు నరేందర్, సీనియర్ నాయకులు ఆడేపు రవి కుమార్,చెక్కపెల్లి సత్యం, గుండా సురేష్,శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు ..

## ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కోసం అర్హులైన ప్రతి ఒక్కరు ఆన్ లైన్ చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ సూచించారు.శనివారం దరఖాస్తు దారుల సౌకర్యర్ధం 26 వార్డులోని ఆరెకటిక సంఘం భవనంలో గృహ జ్యోతి లబ్ధిదారుల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దరఖాస్తు చేసుకున్న వారు 26వ వార్డులో గల ఆరెకటిక సంఘం భవనంలో ఆన్లైన్ చేసుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 70వ జన్మదిన వేడుకల సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు శనివారం మండల కేంద్రంలో బ్యాక్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్ రావు మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ నూక పల్లి పోతారం సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు ముత్యంపేటమాజీ సర్పంచ్ బద్దంతిరుపతి రెడ్డి మాజీ ఎంపీపీ ఏడిపల్లి అశోక్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి సుభాన్ మండల కోఆప్షన్ సభ్యులు అజరుద్దీన్ బిఆర్ఎస్ నాయకులు నలువాల సంజీవ్ పొన్న మల్లేశం గౌడ్ పందిరి శేఖర్ బెజ్జంకి చిన్న దుర్గయ్యపూడూరు చందు తదితరులు పాల్గొన్నారు

# కారణజన్ముడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

**సూర్య, ఇల్లంతకుంట**

తెలంగాణ ఉద్యమనేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి దేశంలోని 32 రాజకీయ పార్టీల దగ్గరకు తిరిగి 28 రాజకీయ పార్టీలను ఒప్పించి రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. పదేళ్ల పాలన కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు తో లక్షల ఎకరాల భీడుభూములకు సాగునీళ్లు అందించిన ఆపరభగీరతుడన్నారు.



రైతుబంధు, రైతుభీమా పథకాలతో రైతన్నల కళ్ళలో చిరునవ్వులు చూసిన మహానీయుడని, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డల పెళ్లి ?లక్ష116 సాయం అందించి పెద్ద దిక్కుగా మారినారన్నారు. దళితుల బతుకులు మారాలి,దళితులు కూలీలుగా కాదు తలకెత్తుకుని బ్రతికేలా ఉండాలనే లక్ష్యంతో దళితబంధు తెచ్చి దళితుల కుటుంబాల్లో నింపిన గొప్ప నాయకుడన్నారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చి రైతులకు పెద్దన్నగా మారినారని పేర్కొన్నారు. ఏ దిక్కులేని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు ఇచ్చి అండగా నిలబడినారన్నారు. తెలంగాణ ఉద్యమనేత, తెలంగాణ తొలిము ఖ్యమంత్రి కేసీఆర్ గారు నిండునూరేళ్లు ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య, పర్శరాం,ముత్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, కేవీఎన్ రెడ్డి, పర్శరాం, సాదుల్, భూమయ్య,చందన్, బాలకిషన్, పట్నం శ్రీనివాస్, ఆరే కొమురయ్య, ఎల్లవ్వ, రాజారాం, శ్రీనివాస్, రఘు, మధు, రమేష్, పర్శరాం, సూర్య, ప్రశాంత్ రెడ్డి, ఉస్మాన్, మహేష్, రాజేశం, మోహన్, బాలాగౌడ్, మల్లవ్వ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంలో మోసం చేసి చంపుతానని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

**-సిరిసిల్ల టౌన్ సి.ఐ రఘుపతి.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



భూ వివాదంలో మోసానికి పాల్పడడమే కాక చంపుతానని బెదిరించిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల సీఐ రఘుపతి తెలిపారు.సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కి చెందిన శిరిగిరి రమేష్, పట్టణంలోని అంబేద్కర్ నగర్ కి చెందిన సిరిగిరి సురేష్ అనే వ్యక్తికి. ముస్తిపల్లిలోని సర్వే నంబర్ 112, 129 లో గల రెండు ప్లాట్స్ మొత్తం 320 గజాల భూమిని ఫిబ్రవరి 5 2015లో అమ్మి వేములవాడ సబ్ రిజస్ట్రార్ ఆఫీస్ లో రిజిస్టర్ కూడా చేశారు. కాగా శిరిగిరి రమేష్ అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి, సంతకాలు ఫోర్జరీ చేసి అందులోని ప్లాట్స్ నంబర్ 16లో గల 150 గజాల భూమిని తంగాల్లపల్లి కి చెందిన తక్కల్ల అశోక్ అనే వ్యక్తికి అమ్మి 2019 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించాడు. బాధితుడు సిరిగిరి సురేష్ తన భూమిని ఇతరులకు ఎలా అమ్ముతావని ప్రశ్నించగా సిరిగిరి రమేష్ 80,000 రూపాయలు ఇస్తే మళ్ళీ రిజిస్ట్రేషన్ చేస్తానని అడగడమే కాకుండా, చంపుతానని బెదిరించినట్లు సిరిగిరి సురేష్ సిరిసిల్ల పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సిరిసిల్ల టౌన్ సి.ఐ రఘుపతి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.సిరిగిరి రమేష్ కి సంబంధించిన బాధితులు నిర్భయంగా సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో లేదా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చని ఈ సందర్భంగా సిఐ రఘుపతి తెలిపారు.

## అనంతగిరి పోచమ్మతల్లీ ఆలయం లో కెసిఆర్ జన్మదిన పూజలు.

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, పల్లె నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజల సేవలలో గడపాలని ఆయన కు ముత్యాల పోచమ్మ అమ్మ వారిదీవెనలు ఏళ్ల వేళల వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధగోని బాలగౌడ్,ఎంపిటిసి గొట్టిపర్తి పర్శరాములు, మాజీ ఉప సర్పంచ్ బుర్ర బాలకిషన్ యాదవ్,పల్లె నంది రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, యార పెద్ద మల్లయ్య, గొట్టిపర్తి సత్తయ్య, జుట్టు పోచమల్లు, పారునంది మోహన్, గుండ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్నా సిరిసిల్ల వాసులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు వరుసగా మూడు రోజులుగా శాంతినగర్ ఏరియాలో దొంగతనాలు జరుగుతుం డగా శుక్రవారం రాత్రి ఏకంగా వార్డు కౌన్సిలర్ ఇంట్లోనే దొంగతనం జరిగింది.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ ఏరియాలో మూడు రోజులుగా ప్రతిరోజు వరస దొంగతనాలు జరుగుతున్నాయి.రాత్రి అవార్డు కౌన్సిలర్ అద్దగట్ల మాధవి మురళి ఇంట్లో దొంగలు చొరబడి బీరువాను బద్దలుకొట్టి అందులో ఉన్న బంగారం ను ఎత్తుకెళ్లారు.మున్సిపల్ కౌన్సిలర్ మురళి టూర్ లో ఉండగా రాత్రి ఇంటికి తాళం ఉండడం తో దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలో బంగారం ఉన్నట్లు మురళి కుటుంబీకు లకు ఫోన్ ద్వారా తెలిపారు.సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

## స్మశానవాటిక స్థలం ఆక్రమణకు యత్నం

**- చర్యలు తీసుకోవాలని వార్డ్ ప్రజల డిమాండ్.**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గత వంద సంవత్సరాలు గా 10 వవార్డ్ ప్రజలు శ్మశాన వాటికి గా ఉపయోగించే స్థలాన్ని ఓ వ్యక్తి అక్రమణకు యత్నిస్తున్నాడని ఆరోపిస్తు సిరిసిల్ల పురపాలక పరిధి లోని 10 వ వార్డు,భూపతి నగర్ ప్రజలు శ్మశాన వాటికి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ బొట్ల వెంకటస్వామి అనే వ్యక్తి తన స్థలం అంటూ తన పేరు మీద పట్టా ఉందంటు, చదును చేయడానికి యత్నిస్తున్నాడని ఆరోపించారు. వెంటనే పురపాలక అధికారులు, రెవెన్యూ అధికారులు,చర్యలు తీసుకొని భూఆక్రమణను ఆపాలని స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజు, మహేశుని దేవదాస్,గాలి కుమార్,సాయిరి అంజయ్య, బీమనతిని నరహరి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

**- మార్చి 3న జిల్లా కేంద్రంలో 5కె రన్ నిర్వహణ**

**- 5కె రన్ లో మొదటి 13 మంది విజేతలకు బహుమతిగా సైకిల్**

**- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు మార్చి మూడున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 5కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన 5కే రన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యతుకై గంజాయి, మతుపదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మార్చ్ 3న జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మతుపదార్థాలపై అవగాహన కోసం జరిగే 5కె రన్ లో జిల్లా ప్రజలు, యువతి,యువకులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు,పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 5k రన్ లో పాల్గొనే వారు https://forms.gle/d7RmMcdcsN94eHfu6 లింకు ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్పీ వెల్లడించారు. పైకేరంలో విజేతలు 13 మందికి సైకిలను బహకరించనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. జిల్లాలో మాధకద్రవ్యాలు, గంజాయ నిర్మూలనకు పోలీస్ లు తీసుకుంటున్న చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై గంజాయ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లాను మార్చడానికి కృషి చేయాలన్నారు.

## సైన్స్ స్టేట్ ఫోరంలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య సిరిసిల్ల టౌన్**



బయో సైన్స్, ఫిజికల్ సైన్స్ స్టేట్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయిలో 8,9వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఆన్లైన్ టాలెంట్ టెస్ట్లో జిల్లా పరిషత్ హై స్కూల్ నెహ్రూ నగర్ విద్యార్థులు అరుకాల కావ్య,ఎక్కలదేవి అక్షర మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. విద్యార్థులను జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ అభినందించారు.సైన్స్ ఉపాధ్యాయులు ద్యావనపల్లి పరమేష్,కోడం భారతి లను వారు ప్రశంసించారు.




## ఎంపిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓ

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల నూతన ఎంపిడిఓగా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస మూర్తి ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డిని శుక్రవారం మర్యదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల అభివృద్ధిలో అధికారు లతో, ప్రజప్రతినిధులతో, ప్రజలతో కలసి ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఎంపిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు తీగల పుష్పలతనాగయ్య,పి ఆర్ ఏఈ అజరుద్దిన్, మామిడి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా గొప్ప వ్యక్తి అని అన్నారు. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడని గత పది సంవత్సరాలు దేశంలోనే అన్ని రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ ల నిలిపిన దర్శనీకు డని అన్నారు.మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు చూడాలని తన ఎనలేని సేవలందించాలని అన్నారు.వారికి రాజ రాజేశ్వర స్వామి వారి కృపతోఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, స్వామి, రుద్రవీణ విద్యార్థులు పాల్గొన్నారు

## మినీ ఇంపాక్ట్ కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో LQC,NSS మినీ ఇంపాక్ట్ కార్యక్రమం జరిగింది. సైకాలజిస్ట్ అనిత, ఇంపాక్ట్ ప్రోగ్రాం డైరెక్టర్లు సాయిబాబు, సుధాకర్ ఆవుల, తిరుపతి, ఇంపాక్ట్ ట్రైనర్లు రమాదేవి, పోచవ్వ, మదన మోహనా చారి, బాలకిషన్, సురేష్ లు పాల్గొని విద్యార్థినులకు వారి ప్రసంగాలతో భవిష్యత్తును ఎట్లా నిర్మించుకోవాలో తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ గురించి వివరిస్తూ జీవితంలో వివిధ రకాలైనటువంటి స్కిల్స్ ను అభివృద్ధి చేసుకొని, భవిష్యత్తులో కెరియర్ డెవలప్మెంట్ ను ఎలా నలుచుకోవాలో వివిధ రకాలైన స్కిల్స్ గురించి సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రజని, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కులగణనను హర్షిస్తూ సిరిసిల్లలో సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్రవ్యాప్తంగా కులగణనను చేపట్టేం దుకు అసెంబ్లీ తీర్మానం ఆమోదించడా నికి హర్షిస్తూ సిరిసిల్లలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న కులగణనకు ముందడుగు రాగా రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కులగణపై తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవ ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని కుల గణనకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమని దీని ద్వారా బీసీలు పాలకులుగా మారే అవకాశం ఉన్నదని అన్నారు. కులగణనకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,పిసిసి కార్యవర్గ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్,సంగీతం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,ఆకునూరి బాలరాజు,సూర దేవరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత,పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, వైద్య శివ ప్రసాద్,మ్యాన ప్రసాద్,ఏళ్లే లక్ష్మీనారాయణ,గోనె ఎల్లప్ప,గోలి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# గాలిపెల్లి మత్స్య సహకార సంఘస్థులు తహసీల్దార్‌కు వినతిపత్రం

## -నల్లకుంట చెరువుపై నెలకొన్న ఇరుగ్రామాల వివాదం.

**సూర్య,ఇల్లంతకుంట..03..**

మండలం లోని గాలిపెల్లి-జవారిపేట ఇరు గ్రామాల శివారులో ఉన్నటు వంటి నల్లకుంట చెరువుపై హక్కుపై గాలిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఏంద్ర నారాయణ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు తహసీల్దార్ కు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. గత కొన్ని దశబ్దాల క్రితం మత్స్య శాఖ సొసైటీ కి వాటధనం గాలిపల్లి 85 శాతం,జవారిపేట ముదిరాజ్ లకు 15 శాతం హక్కు కల్పించినట్టు, 1997 సం. లో( డిపిఆర్ఓ) మండల ఎంఆర్వో లు నిర్ధారణ చేసినట్లు ఉత్తర్వులు ఉన్నట్టు వినతిపత్రం లో పేర్కొన్నారు.గత 30 సం. లుగా ఉత్తర్వుల ప్రకారమే నల్లకుంట చెరువులో 85 శాతం గాలిపల్లి ముదిరాజ్,జవారిపేట ల ముదిరాజ్ కుటుంబాలకు 15 శాతం చేపలు పట్టుకుంటున్నట్లు వివరించారు.గత సంవత్సరం మార్చి నెలలో చేపలు పట్టుకుందాం అనే సమాచారం చెప్పినట్లు తెలిపారు. జవారిపేట ముదిరాజు కులస్థులు చేపలు పట్టుకునే సమయంలో అడ్డుపడ్డారన్నారు.తహసీల్దార్ ను ఉత్తర్వులను పరిశీలించి, న్యాయం చేసేలా కృషి చేయాలని కోరారు.వీరిలో ప్రధానకార్యదర్శి జిర్ర అనీల్ కుమార్, ఉపాధ్యక్షులు చక్రాల తిరుపతి, సభ్యులు ఏంద్ర రమేష్, పిల్లి లక్ష్మణ్, మంత్రి రాజమల్లు, కుంభం చంద్రశేఖర్ లు న్నారు.

జవారిపేట ముదిరాజ్ లకు “మత్స్య”సొసైటీ లో సభ్యత్వం లేదు.

మండలంలోని జవారిపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ లకు మత్స్య పారిశ్రామిక సహాకర సంఘం లో ఎలాంటి సభ్యత్వం లేదని గాలిపల్లి మత్స్య శాఖ సంఘ మండల కార్యదర్శి ఏంద్ర నారాయణ, సభ్యులు తెలిపారు.నల్లకుంట చెరువుపై గాలిపల్లి గ్రామ మత్స్య సొసైటీ ద్వారానే



జిల్లా ఫిషరీష్ శాఖకు ప్రతి సంవత్సరం పన్ను చెల్లిస్తున్నట్లు తెలిపారు.జవారిపేట గ్రామానికి చెందిన జెట్టి మల్లేశం మండల ఫిషరిష్ అధ్యక్షులుగా గ్రామాల్లో చెప్పుకుంటూ చెలామణి అవుతున్నావని,మత్స్య శాఖ అధికారులు, సభ్యులు ఎన్నికలు నిర్వహించి నియమించారో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖ సహకార సంఘానికి క్షమాపణ చెప్పాలని,లేని యెడల తగిన గుణపాఠం చెప్పక తప్పదని మండల సంఘం హెచ్చరించింది.

## మరమ్మతులు త్వరగా చేసి పట్టణ ప్రజలకు నీరు అందించాలి

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని పెద్ద చెరువు దగ్గర మిషన్ భగీరథ పైప్లైన్ రిపేరు పనులను త్వరగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు నీరు అందిచాలని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకు లు మిషన్ భగీరథ అధికారులను కోరారు. వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసి పట్టణ,గ్రామీణ ప్రజలకు మిషన్ భగీరథ నీరును త్వరగా అందించాలని సైట్ దగ్గరికి వెళ్లి అధికారులను కోరారు. సిబ్బంది దీనికి త్వరగా స్పందించి రిపేరు పని త్వరగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, షేక్ మొహమ్మద్,మోకిం, ఆడెపు రమణ గాజరాజ రెడ్డి, సురేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అబాకస్ జోనల్ ఎగ్జామ్ లో రాష్ట్రస్థాయిలో రైసింగ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య- కోరుట్ల**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం అంబేద్కర్ భవన్లో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ జోనల్ ఎగ్జామ్ లో కోరుట్ల పట్టణానికి చెందిన రైసింగ్ హై స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు .సీనియర్ విభాగంలో చిట్యాల నరిన్, జూనియర్ విభాగంలో మంద గంగోత్రి ఎంపికయ్యారు, జిల్లా స్థాయిలో మారు శ్రీహర్ష అర్షన్, డానియల్ ,అబ్దుల్ హాది లు ఎంపికయ్యారు. వీరిని నిజామాబాద్ జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ ట్రస్మా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జయసింహ గౌడ్ అర్బన్ అధ్యక్షులు ధర్మరాజు రాష్ట్ర అడ్వైజర్ మోహన్ లు మెమొంటో సర్టిఫికెట్లతో సన్మానించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ కూడెల రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు లిఖిత, సహనాజ్ బేగం, మోహన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెన్నెల, సుమయ్య, మమతా, కవిత విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**సూర్య,రాయికల్**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణం లో భౌతిక మరియు జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో బొడ్డుపల్లి రక్షిత( భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) మొదటి స్థానంలో,ఏ దాక్షాయని (కస్తూర్బా పాఠశాల ఉప్పుమడుగు) ద్వితీయ స్థానంలో నిలిచింది.ఎంపికైన ఇద్దరు విద్యార్థులు ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయిపోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సైన్స్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్,గాజింగి రాజేశం, కలవకోట కార్తీక్,పద్మ విజయకుమార్, రాజేందర్, రమేష్, రత్నాకర్, ఉమారాణి మండలం లోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో మెడికల్ క్యాం పును ఏర్పాటు చేశారు.వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చేపూరి బుచ్చయ్య అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య,దొంత దేవదాసు పర్యవేక్షణలో రెడ్ క్రాస్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజం పాల్గొన్నారు.సిరిసిల్ల సీనియర్ సిటిజన్స్ నిత్య నూతన ఉత్సాహంతో ఆటల పోటీలు,మెడికల్ క్యాంపులు,నిర్వహించడం శుభదాయకమన్నారు.60 సంవత్సరాలు దాటిన తర్వాత అనారోగ్యానికి గురి అవ్వడం సహజమని దాన్ని ఎదుర్కోవాలంటే వైద్య పరీక్షలు చేసుకుని మందులు వాడుతూ ఉల్లాసవంతంగా జీవనం గడపాలని అన్నారు.60 ఏళ్లు దాటిన వయోవృద్ధు లు సుమారు వంద మంది,బిపి,షుగర్ పరీక్షలు చేయించుకొని అందుకు సంబంధించిన మందులను ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉపాధ్య క్షులు ఎనుగుల ఎల్లయ్య,దొంత దేవదాసు, ప్రచార కార్యదర్శి గజ్జెల్లి రామచంద్రం,అ ంకారపు జ్ఞానోభా,ముత్తయ్య గౌడు,భూమయ్య,విద్యా సాగర్, మిట్టపల్లి రాములు,చిటికెన కనకయ్య, తడుక శ్రీహరి,కొక్కుల రాజేశం, గౌరిశెట్టి ఆనందం పాల్గొన్నారు.

## సెయింట్ మదర్ తెరిసా విద్యార్థుల ఔదార్యం: నిత్యావసరాలు పంపిణీ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఆ చిన్నారి విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకల కోసం జమ చేసుకున్న ప్యాకెట్ మనీ నుండి అనాధ పిల్లలకు చేయూతనివ్వాలనే సంకల్పంతో వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని ప్రశాంత్ భవన్ ను సందర్శించి అందులోని బాల బాలికలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ విద్యార్థులు చిన్నారి విద్యార్థులతో కరచలనం చేస్తూ తమ పరిచయాలను చేసుకుంటూ మీకు మేమున్నాం అనే భరోసాను వారు కల్పించారు. అనాధ పిల్లలతో వారు కలిసిమెలిసి ఆటపాటలతో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోదు వినోద్ కుమార్ సరస్వతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మానాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రణాళిక బద్దంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రశాంత భవనం లో సేవనందిస్తున్న సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ డైజో పాఠశాల ఉపాధ్యాయులు కూర్మాచలం రత్నాకర్,విజయశ్రీ మార్త లిల్లీ సిరియల్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రశాంత్ భవన్ సిబ్బంది,సెరిల్ మేరీ రోస్ అనూష పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేసీఆర్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పెండ్యాల మహేష్ ఆద్వర్యంలో మార్కెట్ వద్ద గల అనాథ వృద్దుల ఆశ్రమంలో పండ్లు, బ్రడ్లు, పంపిణీ కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి తదితరాలు పాల్గొన్నారు.

## జమ్మికుంట పిఎస్‌ను సందర్శించిన ఎసిపి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి శనివారం సందర్శించారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి ఈ మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బందితో మాట్లాడి కేసుల పురోగతిలో తీసుకోవా ల్సిన విషయాలపై సూచనలు అందించారు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను ఎంక్వయిరీ చేసి తగిన కేసులను నమోదు చేయాలని ప్రజల పట్ల స్నేహ భావన కలిగి ఉండాలని హుజురాబాద్ ఎసిపి జమ్మికుంట పోలీసులకు సూచించారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ వరగంటి రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక,

**సూర్య,కరీంనగర్ రూరల్**



ఇటీవల చింతకుంట గ్రామంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా స్థాయి కథా రచన చిత్రలేఖనం పోటీలలో పారమిత విద్యార్థులు ఎంపికైనట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద రావు తెలిపారు, ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ ప్రసాదరావు అభినందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పారమిత పాఠశాలలో 7వతరగతి చదువుతున్న ఎస్. విశ్వశ్రీ (కథా రచన), ఎం. రిత్విక్ యాదవ్ (చిత్రలేఖనం) లో రెండవ స్థానం గెలు పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికఅయ్యారని తెలిపారు, ఈనెల 22న దోమలగూడ, హైదరాబాద్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఎస్. విశ్వశ్రీ ,ఎం. రిత్విక్ లు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, వినోద్ రావు,హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు, జిల్లా కార్యదర్శి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కంకణాల రాంరెడ్డి, స్కౌట్ మాస్టర్ శ్రీను నాయక్, రాజశేఖర్, గైడ్ కెప్టెన్ రజిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆరెస్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు బిఆరెస్ ఆధ్వర్యంలో శనివారం చొప్పదండి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తా లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్,జడ్పిటీసీ మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, బిఆరెస్ మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి,గడ్డం చుక్కరెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ వై నియోజకవర్గ నాయకులు ఓజ్జల శ్రీనివాస్, పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం చౌరస్తా సమీపంలోని ప్రయాణికులకు మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్యాంప్రసాద్ ప్రణయ్, మనోజ్, సీనియర్ నాయకులు నరసయ్య, శ్రీధర్, బూరం పెద్ద నరసయ్య, ముజీబ్, కొండ సీను తదితర తెరాస నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర సాధకులు,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,రాష్ట్ర అధ్యక్షు లు కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు 70 వ పుట్టినరోజు వేడుకలు సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట.ఆగయ్య, టేస్కాబ్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, కేక్ కట్ చేసి, మొక్కలు నాటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ సాధించిన కెసిఆర్ నిండు నూరేళ్ళు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపా రు. ఆకునూరి శంకరయ్య, మ్యాన రవి,వెంగల శ్రీనివాస్, కుంబాల మల్లారెడ్డి,బైరి ప్రభాకర్, సబ్బని హరీష్,విరబత్తిని కమలాకర్, సత్తార్,అగ్గి రాములు, మీరాల భాస్కర్, జవహర్, దిడ్డి రాజు,గుండ్లపల్లి పుర్ణచందర్, కల్లూరి రాజు, తుమ్మ రాజు, పాతూరి రాజిరెడ్డి,బొల్లి రామ్మోహన్, శ్యామ్,సికిందర్,పొరండ్ల రమేష్, మనాల అరుణ్, అఫ్రోజ్,చోటు,చేరాల స్వాతి,వనజ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- జాతర పనులను పరిశీలించిన తహసిల్దార్ జాహెద్ పాషా**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహెద్ పాషా పేర్కొన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి లో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పనులను శనివారం తాహసిల్దార్ జాహెద్ పాషా తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము సమ్మక్క సారలమ్మ జాతర పనులను పరిశీలిస్తున్నట్లు తాహసిల్దార్ తెలిపారు. జాతర జరిగే స్థలాన్ని పరిశీలించి తాగునీరు,వైద్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, రహదారి మరమ్మతు పనుల ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో ఏర్పాటు చేసే వసతులను కమిటీని అడిగి తెలుసుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచిం చారు. చురుకుగా నిర్వహిస్తున్న జాతర ఏర్పాట్లను పరిశీలించిన తహసిల్దార్ కమిటీ సభ్యులను గ్రామస్తులను అభినందించారు. జాతర పనులను పరిశీలించిన వారిలో ఎంపీపీ నూనేటి సంపత్, తహసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎస్సై బి ఓంకార్ యాదవ్ లు పరిశీలిం చారు,ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ తో పాటు గ్రామస్తులు మొట్టమొదటిసారిగా గ్రామానికి వచ్చిన నూతన ఎస్సై బి ఓంకార్ యాదవ్ ను శాలువాతో సన్మానించారు. రహదారి మరమ్మత్తుల పనుల కోసం నిధులు మంజూరు చేయించిన, జాతర కు వచ్చే భక్తుల స్నానాల నిమిత్తం హుస్సేన్ మియా వాగులో ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బూర్ల సౌజన్య,నాయకులు సుముఖం మల్లారెడ్డి,ఆరెల్లి రమేష్, జంగా సుఖేందర్‌రెడ్డి అయిత శ్రీనివాస్, చలిగంటి రామచంద్రం, నక్కల కొమురయ్య ,నాగుల నారాయణ, గోపగోని శ్రీకాంత్, నక్కలగిరి, జంగా తిరుపతి రెడ్డి, జంగా రమణారెడ్డి ,గోపగోని రాజయ్య, జంగ శ్రీనివాసరెడ్డి, కొండరాజు, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే.

**- కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కె దక్కుతుందని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి ప్రజలకు చేరవేసి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడుగా నిలిచిపోయారన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి మరెన్నో పదవులు అధిరోహించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిదానపురం దేవయ్య, సారంగపాణి, ఇబ్రహీం, బోయిని సదయ్య, అనుముల కుమార్, పిల్లి సదయ్య తదితరులు ఉన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకునే విధంగా చూడాలి

**- జాతరకు వచ్చి అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు. - పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రశాంత వాతావరణంలో సమ్మక్క సారక్క జాతర జరిగే విధంగా చూడాలని పెద్దపెల్లి ఏసీపీ జి కృష్ణ జాతర కమిటీ నిర్వాహకులకు సూచించారు. శనివారం మండలంలోని మీర్జంపేట గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర పరిసరాలను ఏసిపి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనరేట్ పరిధిలో 27 సమ్మక్క సారలమ్మ జాతరలు ఉన్నాయని, జాతర్లకు వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి, విద్యుత్ దీపాల ఏర్పాటు, స్నానాల గదులు, రహదారి మరమ్మతు పనుల ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరకు వచ్చి మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీస్ శాఖ తరపున కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతర ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏసీపీ జి కృష్ణ తో పాటు ఎస్ఐ ఓంకార్ యాదవ్ ను మీర్జంపేట్ గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఓంకార్ యాదవ్, మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జున రావు, ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ గౌడ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్ గౌడ్, జాతర కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఎంపీ టికెట్ ఇవ్వాలని వినతి

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి ఎంపీ ఎస్సీ రిజర్వు స్థానం నుండి తనకు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కొంకటి లింగమూర్తి కోరారు. ఈ మేరకు రాఘవపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్రం వచ్చాక పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తు చేశారు. స్థానికుడినైన తనకు అవకాశం ఇచ్చి టికెట్ ఇవ్వాలని కోరారు.

## మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి**




స్థలం లీజుకు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2017లో గోదావరిఖనిలో సర్వే నెంబర్ 709లో 39 గంటల భూమి లీజుకు ఇస్తామని చెప్పి కమల్ లాహోటి, ఆనంద్ లాహోటి దగ్గర ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి మధు, మైసా రాజేష్ డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. ఇద్దరు వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుని స్థలం లీజు అప్పగించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడ్డారని, లీజు పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో అలువాల శంకరయ్య, కండె కరుణాకర్, గంధం శంకరయ్య, ఎందుల్ల ప్రభాకర్, పెరుక రాజేశం, మాచర్ల రమేష్, ఆరేపల్లి క్రాంతి కుమార్, ఆలువాల ప్రశాంత్ పాల్గొన్నారు.

## పోత్కపల్లి నూతన ఎస్సైగా, అశోక్ రెడ్డి.

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై అశోక్ రెడ్డి గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసు శాఖకు అందించి సహకరించాలని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో కనగర్తి విద్యార్థులు.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తమ సత్తా చాటుతున్నారు. నల్గొండ జిల్లా మల్లారెడ్డి గూడెం లో జరుగుతున్న రాష్ట్ర క్రీడల్లో ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు పెండం అభినయ, దొడ్డి వైష్ణవి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొనడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల్లో విద్యార్థులకు మంచి నైపుణ్యం శిక్షణ ఇస్తున్న పీఈటి విష్ణు ను ఎంఈఓ రాజయ్య, పాఠశాల హెచ్ఎం రమేష్ అభినందించారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు సబ్ స్టేషన్ ఇండస్ట్రియల్ విజిట్

**సూర్య-పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల డిప్లమా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం ఫైనలియర్ ఈ సి ఈ విద్యార్థులు రాఘవపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ మరియు ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ యూనిట్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ప్రక్రియను డి ఈ బాలయ్య ,ఏడిఈ ప్రభాకర్ ఏడిఈ సంజీవయ్య (ప్రొటెక్షన్ వింగ్) మరియు ఏఈ శ్రీనివాస్ (ఎస్.ఎం.పి) విద్యార్థులకు పవర్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ యొక్క పనితరము స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్ఫార్మర్స్ , పనితీరు, బ్రేకర్స్ పనితీరు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్లో ట్రాన్స్ఫార్మర్స్ ఏ విధంగా రిపేర్ చేయడం జరుగుతుంది, మీటర్స్ ఏ విధంగా పనిచేస్తాయి అన్నది విద్యార్థులకు వివరించి చూపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ , ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడం కొరకు తమ విద్యార్థులను ఇండస్ట్రియల్ విజిట్స్ కి తీసుకు వెళ్తున్నామని తద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జి పొందుతున్నారని రానున్న కాలంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా జాబు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా విద్యార్థులను సంసిద్ధం చేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యాచరణలో చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విభాగం సీనియర్ ఉపాధ్యాయులు శివకుమార్ వంశీకృష్ణ అశోక్ కొప్పుల శ్రీనివాస్ సంపత్ రంగు శీను మరియు చొప్పర్ వంశీ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి బోరు మరమ్మత్తు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపే టలోని పల్లెమీద గల చేతి బోరు చెడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా శనివారం మరమ్మత్తు చేయిం చి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రాంమోహన్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ, గోవిందుల రాజీరు, నయీమొద్దీన్, సుద్దాల లింగయ్య, బక్కమల్లు కుమార్, చింటు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించండి

**-మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థ లో పనిచేస్తున్న అధికా రులు, సిబ్బ ంది సమయ పాలన పాటిస్తూ.. భాధ్యతా యుతంగా విధులు నిర్వ ర్తించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇక్కడి నూతన కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ కోరారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులు, సిబ్బం దితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పన్ను వసూళ్లు మెరుగు పరిచేందుకు ఈ ఆర్థికసంవత్సరం ముగిసేంతవరకు సెలవు దినాల్లోనూ పని చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమావే శంలో కమిషనర్ నేనెప్పుడు తిట్టలే అమ్మ కమిషనర్ నేనెప్పుడు తిట్టలే అమ్మ నన్ను ఇష్టమని కమిషనర్ నేనెప్పుడు తిట్టలే అమ్మ నన్ను ఇష్టమని కమిషనర్ నేనెప్పుడు తిట్టలే అమ్మ కమిషనర్ నేనెప్పుడు తిట్టలే కమిషనర్ నేనెప్పుడు తిట్టలే అమ్మ నన్ను ఇష్టమని మాట్లాడు కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదని, వాయిదా వేయకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పని వేళల్లో కార్య క్షేత్రంలో లేదా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచిం చారు. ముందుగా గౌతమినగర్‌లోని డిఆర్ సిసి కేంద్రాన్ని సందర్శించారు. యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలని, కంపోస్ట్ తయారీ పునరుద్ధరించాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు , సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## -పోలీస్ స్టేషన్ లో 5ఎస్ ఫంక్షనల్ వర్టికల్స్ ఖచ్చితంగా అమలు చేయండి -'ఖని' ఏసిపి ఎం.రమేష్

సూర్య-గోదావరిఖని:



పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, సామాన్య ప్రజలు ఇచ్చేటువంటి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్ట పరిధిలో వారికి న్యాయం చేయాలని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సూచించారు. ఈ మేరకు శనివారం ఇక్కడి అంతర్గాం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో 5ఎస్ ఫంక్షనల్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారం, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులను ఏసిపి అడిగి తెలుసుకున్నారు. అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోలివాడ గోదావరి నది సమీపంలోని సమ్మక్క-సారలమ్మ జాతర జరిగే ప్రదేశాన్ని రామగుండం సీఐ టి.ప్రవీణ్ కుమార్ తో కలిసి ఏసిపి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేపట్టాలని, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా చూడాలని అక్కడున్న అధికారులకు, జాతర కమిటీ వారికి సూచించారు. రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్, విద్యుత్ లైట్స్ సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. వీరి వెంట అంతర్గాం ఎస్ఐ వెంకట్, రామగుండం తహసిల్దార్, మోహన్, జాతర, టెంపుల్ కమిటీ చైర్మన్ పెంద్రు హనుమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హతమార్చిన తనయుడి అరెస్ట్.

### - వేధింపులు భరించలేక హత్య...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



కన్న కుమారుడే తండ్రి నీ హతమార్చిన సంఘటన పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామంలో చోటుచేసుకుంది. మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను నిత్యం వేధిస్తుండటంతో భరించలేక కుమారుడే తండ్రిని హత్య చేశాడు. శనివారం పెద్ద పెల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి గజ్జి కృష్ణ వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేటకు చెందిన యాదగిరి ఓదెలు (55) వ్యసనాలకు అలవాటు పడి తిరుగుతూ, ఇంట్లో వారిని నిత్యం వేధింపులకు గురి చేసేవాడు ఈ క్రమంలో శుక్రవారం రాత్రి తండ్రి కొడుకుల మధ్య మధ్య గొడవ జరిగిందని, దీంతో సహనం కోల్పోయిన అతని కొడుకు యాదగిరి రాజశేఖర్ ఆవేశంలో కూరగాయలు తరిగే కత్తితో పలుమార్లు చాతిలో పొడవడంతో తీవ్ర రక్తస్రావమై మరణించినట్లు వివరించారు. మృతుని భార్య లస్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పది గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఏసిపి తెలిపారు. కేసును త్వరితగతిన ఛేధించిన సిఐ రాసూరి కృష్ణ, ఎస్ఐలు లక్ష్మన్ రావు, మల్లేష్ వర్మ లను ఏసిపి అభినందించారు.

## జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

### - కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,

సూర్య,కరీంనగర్ రూరల్

సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ అన్నారు.కరీంనగర్ రేకుర్తిలో ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పురుమల్ల శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని దేవస్థానం కమిటీకి,అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. చాలా మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదమ్ములు మోసం చేశారంటూ తోడికోడళ్ళ నిరసన

### - అత్తగారి ఇంటి ముందు బైఠాయింపు - రాధిక పై దాడి చేసిన కుటుంబ సభ్యులు

### - ఇంటికి తాళం వేసుకొని పరారైన భర్తలు, అత్త, మామ

సూర్య - మానకొండూర్ :

ప్రేమించి పెళ్లి చేసుకుని పిల్లలు పుట్టలేదని మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్న అన్న, హైదరాబాదులో ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతకి చెప్పకుండా పరాయి వచ్చి మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్న తమ్ముడు మోసం చేశారంటూ శనివారం మండలంలోని గంగిపల్లి గ్రామంలోని గుడిసెల రమేష్, వెంకటేష్ అన్నదమ్ముల ఇంటిముందు ఇద్దరు మహిళలు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు.బాధితుల కథనం ప్రకారం వెంకటేష్ హైదరాబాద్ లోని మియాపూర్ ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు అక్కడే ఉపాధి పొందుతున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇటుక రాధికను పెళ్లి చేసుకున్నాడని రాధిక తెలిపింది. వెంకటేష్ సంవత్సరం క్రితం కనిపించకుండా పోయాడని ఇటుక రాధిక మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంకటేష్ కు తన ఉద్యోగం కొరకు రూ. 10 లక్షలు తీసుకున్నాడని అవి కూడా తిరిగి ఇవ్వలేదన్నారు. కర్ణాటకకు చెందిన తనకు తెలుగు రాదన్న విషయం తెలిసి ఓ పేపర్ పై తెలుగులో మ్యాటర్ రాసి తనతో సంతకాలు చేపించుకున్నాడని ఆమె ఆరోపిస్తోంది. జీవితాంతం కలిసి ఉంటానని చెప్పిన వెంకటేష్ గంగిపల్లి వచ్చి మరో పెళ్లి చేసుకు న్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. వెంకటేష్ ఇంటి వద్దకు వచ్చి ఆందోళన చేస్తున్న తనపై వెంకటేష్, తల్లి,తండ్రి ఆడపడుచు దాడికి దిగి విచక్షణ రహితంగా కొట్టారని రాధిక ఆరోపించింది. తమ్ముడు పంచాయతీ అలా ఉంటే రమేష్ పంచాయితీ మరోలా ఉంది. దాదాపు పదేళ్ల క్రితం గంగిపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని చంద్రకళ తెలిపింది. అయితే తనకు పిల్లలు పుట్టలేదని వంకతో వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని తెలిపింది. మానకొండూర్ పోలీస్ స్టేషన్లో తను కేసు పెట్టానని ఆ కేసులు విత్ డ్రా చేసుకోవాలంటే తరచూ రమేష్ తనను బెదిరిస్తున్నాడని ఆరోపించింది. ఇదే గ్రామంలో తాను జిరాక్స్



సెంటర్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నానని తల్లిదండ్రుల మాట వినక రమేష్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు అటు తల్లిదండ్రులకు దూరమయ్యానని నమ్ము కున్న భర్త మోసం చేశాడని తన ఆవేదనను వెల్లుబుచ్చింది. చంద్రకళ, రాధికలు ఇలా వారికి జరిగిన అన్యాయాలపై అన్నదమ్ముల ఇంటి ముందు కూర్చొని నిరసన తెలపడంతో గ్రామంలో ఒక్కసారిగా అలజడి రేగింది. దీంతో గ్రామ స్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని అన్న అలా, తమ్ముడు ఇలా అంటూ ముక్కున వేలేసుకొని ఆశ్చర్యానికి లోనయ్యారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చట్టపరంగా రాధిక కు న్యాయం చేస్తామని రాధికకు నచ్చజెప్పి స్థానిక పోలీస్ స్టేషన్ రాధికను తీసుకెళ్లారు. దీంతో సమస్య సద్దు మణిగింది. రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రిలో

# మైక్రోస్కోప్ ను ప్రారంభించిన జిల్లాకలెక్టర్

సూర్య,కరీంనగర్ రూరల్

రేకుర్తి కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాదేఖర్ ఉదార నేత్ర వైద్య శాలలో ఆపరేటింగ్ మైక్రోస్కోప్‌ను శనివారం జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి ప్రారంబి,ంచారు,అనంతరం ఆసుపత్రి లోని పలు విభాగాలను చూసి మేనేజ్మెంట్ ను అభినందిచారు. ఆసుపత్రి ఆవరణ చక్కగా మెయింటైన్ చేస్తున్నారని, నాణ్యతతో కూడిన వైద్యం పేదలకు అందిస్తున్నదుకు అభినందిచ్చారు. చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ హైదరాబాద్ లో దొరికే సేవలు అత్యంత చౌకగా లభిస్తున్నా యని, డబ్బులు పెట్టి చేయించుకునే కేట్రాక్టు ఆపరేషన్ లు అత్యంత తక్కువ ధర లో లభిస్తున్నాయని,ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు కంటి పరీక్షలు ఉచితగా చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితగా ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి వారం నాలుగు ఉచిత కంటి చికిత్స శిభీరాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకునే రోగులకు ఉచిత రవాణా, ఉచిత భోజన సౌకర్యం కలుగచేస్తున్నట్టు తెలిపారు, ఉచిత భోజన సౌకర్యం కొరకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు, కేట్రాక్టు ఆపరేషన్ల తో పాటు రెటిన, గ్లాకోమా మెల్ల కన్ను లాంటి సేవలు లభిస్తున్నా యని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్యదర్శి ప్రకాష్ హెూల్ల, కార్యవర్గ సభ్యులు డా. మురళీధర్ రావు,ఇంజినీర్ కోల అన్నా రెడ్డి, రాగి శ్రీనివాస్ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

సూర్య జగిత్యాల ప్రతినిధి:

క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఈ నెల 7 నుండి 14 వరకు న్యూ ఢిల్లీ మూడవ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో విజేతలయిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో జిల్లాకు చెందిన ఎం.సాయి సృజన్, ఏ. హర్షిత్‌లు బంగారు మెడల్స్ సాధించారని, సారంగాపూర్ మండ లం KGBV స్కూల్ కు చెందిన డి. నిత్య, డి. రిష్మిత, ఎస్.సుప్రియ, అన్సు మిత్ర రజిత పథ కాలు సాధించారని, బుగ్గారం మండలం ZPHS పాఠశాలకు చెందిన ఎన్.హరీష్, రాయికల్ మండలం కు చెందిన పి.కృష్ణ కాంస్య పథకాలను సాధించారని తెలిపారు. క్రీడల్లో రాణించి ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లలో జిల్లాకు ఖ్యాతిని తీసుకురావడం అభినంద నీయమని అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు సి.రామాంజ నేయులు, సహాయ కోచ్ ఎం.రమేష్ లు పాల్గొన్నారు.



# నిధుల దుర్వినియోగంపై బహిరంగ చర్చకు సిద్ధం

**సూర్య, ఎండపల్లి**



గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణపై ఫిర్యాదు చేస్తే ఉలికెందుకని, నిధుల దుర్వినియోగం పై గ్రామంలో బహిరంగ చర్చకు సిద్ధమని స్థానిక ఎంపీటీసీ మహ్మద్ బషీర్ సవాల్ విసిరారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తే ఉలిక్కిపడుతున్నారని, గ్రామ పంచాయతీ నిధులతో పాటు తన బంధువులు సహజ సంపదను మట్టి , చెట్లను కొల్లగొట్టిన చరిత్ర మీదనీ, చేయని పనులకు బిల్లులు డ్రా చేసి, గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు మసి పూసి మారేడు కాయ చేశారని తీవ్రంగా విమర్శించారు. మండల ఏర్పాటుకు బీజం వేసిందే తామని తమ దొడ్లో ఈనిన ఆవుని తాముగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. నిధులు దుర్వినియోగంపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, తాము,తమ పార్టీ నాయకులు ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని, తమ పార్టీకి చెందిన వారని వృద్ధాప్య పెన్షన్లు సంక్షేమ పథకాలను ఆపిన చరిత్ర మీదనీ ఘాటుగా విమర్శించారు. సర్పంచ్ సేవకుడిగా పని చేయాలి కానీ కొందరికే పని చేయకూడదని హితవు పలికారు. పార్టీలు మారిన చరిత్ర మీదని, తాను రాజకీయంలోకి వచ్చినప్పుడు మీరు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విమర్శలు మాని నిధుల దుర్వినియోగంపై బహిరంగ చర్చకు సిద్ధమని స్థలం ఎక్కడో చెప్పాలని సవాల్ విసిరారు. ఆనంతరం మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, రవీందర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ పై నిధుల దుర్వినియోగ పై విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, దేవి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బూరగడ్డ రవి, మారపల్లి రవీందర్ రెడ్డి, బూరగడ్డ శ్రీనివాస్, నస్పూరి మల్లేశం, మంతెన రాజు, మంతెన లక్ష్మణ్, రమణారెడ్డి మంతెన నర్సయ్య, గుర్రాల చంద్రయ్య, కాల్వ మల్లయ్య, ఆడెపు మల్లేష్, కుసుమరాజు, సింహరాజు సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ సృజనాత్మకతను పదును పెట్టాలి

**- అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వరూప రాణి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



విద్యార్థులు యాంత్రికంగా విద్యనభ్యసించడం కాకుండా తమలో దాగివున్న సృజనాత్మకతను పదును పెట్టాలని, దాంతో వారి భవిష్యత్తు మారుతుందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల జంతుశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ వకులాభరణం స్వరూప రాణి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో వృక్ష జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సమగ్ర విద్యా బోధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా విద్యార్థులు స్వయం సాధికారత సాధించి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మహిళలు విద్యావంతులు అయితే దేశం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలని చెప్పారు. ప్రకృతిని పరిరక్షించు కుంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు. పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. సెల్ ఫోను అధికంగా వినియోగించడం మూలంగా రేడియేషన్ ప్రభావం వ్యక్తుల మనుగడపై పడుతుందని అన్నారు. జీవితంలో స్థిరపడాలన్న లక్ష్యంతో, ఆశయంతో చదువుకోవాలని అన్నారు. నేడు మహిళలు, మహిళ విద్యార్థులు, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అవకాశాలు ఎవరికి ఎదురుగా రావని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు బంగారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్, అధ్యాపకులు చల్లూరి సతీష్, గబ్బెడ తిరుపతి, గాజుల శారద, కూన కోమల, శనిగారపు రజిత, గాజుల రఘు, మాడుగుల అశోక్, బరిగెల భాస్కర్, లింగబత్తిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ఏకగ్రీవ తీర్మానంపై రాష్ట్ర ప్రభుత్వం కు అభినందనలు

**సూర్య, వీణవంక**



రాష్ట్ర శాసనసభలో సమగ్ర కుల గణనకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో రాష్ట్రానికి వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన నిర్వహిస్తామని మాట ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి శాసనసభ సమావేశాలలో ఏకగ్రీవంగా కులగణన బిల్లును ఆమోదించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడాన్ని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అభినందనలు తెలుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చదువు జైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ. సలీం, నాయకులు ఈదునూరి పైడి కుమార్, అడిగోప్పుల సంపత్, చొక్కా రావు, మద్దుల ప్రశాంత్, మండల గట్టయ్య, అలిగివెల్లి మోహన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ శనివారం వీణవంక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించి కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ సమ్మక్క-సారలమ్మ వీణవంక గద్దెలను సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఏసిపి వెంట జమ్మికుంట రూరల్ సిఐ కోరే కిషోర్, వీణవంక ఎస్ఐ వంశీకృష్ణ, వీణవంక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తూర్పుకుంట నుండి అక్రమంగా మట్టి తరలింపు

**- మట్టి లారీలను అడ్డుకున్న మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్**

**సూర్య, వీణవంక**





వీణవంకలో రోడ్డు పనులకు ఘన్ముకుల గ్రామంలోని తూర్పు కుంటలో గుత్తేదారులు ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలను చేస్తున్నారని గ్రామ మాజీ సర్పంచ్ జున్నుతుల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్యలు ఆగ్రహం వ్యక్తం చేసి లారీలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘన్ముకుల తూర్పు కుంట నుంచి 15 రోజులుగా గుత్తెదారులు ఇష్టానుసారంగా మట్టిని తరలించి వీణవంక రోడ్డుకు వాడుతున్నారని అన్నారు. నాలుగు మీటర్ల లోతుతో కుంటలలో మట్టిని పూర్తిగా తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని తీసుకెళ్లేది లేదని అడ్డగించి వెనుకకు పంపించామని, ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతి ఉందంటున్నారని, అనుమతి ఉన్న మీటర్ లోతు తీయాలి కానీ ఇష్టానుసారంగా 4 మీటర్ల కంటే ఎక్కువ లోతు తీస్తున్నారని అన్నారు. మట్టిని తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## హాస్టల్ విద్యార్థుల పట్ల వార్డెన్లు శ్రద్ధ వహించాలి

**సూర్య, హుజురాబాద్**

సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై హాస్టల్ వార్డెన్ లు శ్రద్ధ వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేషబోయిన రాము యాదవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఇంటర్మీడియట్,10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వసతి గృహాల వార్డెన్లు స్థానికంగా హాస్టల్ లో టైం టేబుల్ ప్రకారం ఉంటూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. విద్యార్థులకు సమయానికి మెనూ ప్రకారం భోజనం అందించి, మానసిక, శారీరక ఒత్తిళ్లకు గురి చేయకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆయన అన్నారు. వార్డెన్లు గతంలో ఏమైనా తప్పిదాలు చేస్తే తీరు మార్చుకోవాలని, విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు.

**సూర్య, ఇబ్రహీంపట్నం**



తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలాల దశరథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బద్దం గోపి,మండల యూత్ అధ్యక్షులు నేమూరి నరేష్, నాయకులు జెడి సుమన్, జాజాలజగన్ రావు, దేశెట్టి జీవన్, తీగల రవీందర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, కల్లేడశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కాల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ పుట్టినరోజు సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి కార్యకర్త "దాసరి రాజయ్య" ఇటీవల చనిపోగా వారి కుటుంబానికి నిత్యవసర వస్తువులు,బియ్యం, గుమ్లాపూర్ భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అప్పిడి సౌజన్య శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిసవేణి రాజశేఖర్ గౌడ్, బిఆరెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు ముద్దం కుమార్. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంకరిమోహన్, మండల తిరుపతి, కోలపురి అజయ్,కొమ్ము మల్లేశం, జంపాల ప్రవీణ్,ఉప్పు కరుణాకర్, కునమల్ల ప్రవీణ్, సంధవేణి తిరుపతి, రామడుగు ప్రవీణ్, మధిర రాజమౌళి పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో సి సి రోడ్ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో సి సి రోడ్డు కు భూమి పూజ చేసిన ఎంపీటీసీ సుభాష్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద గ్రామ అభివృద్ధి పనులకు కై 4లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. నిధులను గ్రామంలో సి సి రోడ్డు లు వేయనున్నట్లు అన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు లకు ధర్మారం గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాష్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి %ఎణజ% చైర్మెన్ పోతార్ల బచ్చన మల్లారెడ్డి తిరుపతి రెడ్డి భుమ్మన తదితర నాయకులు పాల్గొన్నారు

## పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి.

**- కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎసిపి.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గతంలో ఇక్కడ కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పని చేసిన జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని, తన సర్వీసులో ఎక్కడ పని చేసినా ఇక్కడి జ్ఞాపకాలను మరిచి పోలేక పోతున్నానని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ పేర్కొన్నారు. ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను మొదటగా ఏసిపి జి కృష్ణ సందర్శించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సమయంలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది ఏ సి పి జి కృష్ణకు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట ఎస్సై బి ఓంకార్ యాదవ్, ఏఎస్ఐ నీలిమ, హెడ్ కానిస్టేబుల్ ఆనందం, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాప మహోత్సవం

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి పార్వతి దేవి సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయం ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో శనివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. నూతన ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ని ఆలయ పూజారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాల శైలజ బాల కిషన్ రావు, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, మేకల ఎల్లారెడ్డి, దూలం సమ్మయ్య, పత్తి సమ్మిరెడ్డి, సంధి సురేందర్ రెడ్డి, పోతవేన సతీష్, కిరణ్, మద్దుల ప్రశాంత్ పటేల్, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసిపి కి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు నూతనంగా బదిలీపై వచ్చిన పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు బదిలీపై హుజురాబాద్ ఏసీపీగా వచ్చిన శ్రీనివాస్ జీ ని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బలుగూరి మాధవరావు ఉన్నారు.

# మానకొండూరులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**
కోట్ల మంది కలల తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహానాయకుడు, తెలంగాణ రాష్ట్ర గతిని మార్చి చరిత్ర లిఖించిన కార్య సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో మండలాధ్యక్షులు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కోసి, మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు వేడుకలు జరిపి సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీ.వి.



రామకృష్ణారావు హాజరైన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించిన మహాత్ముడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు అధికారం ఇచ్చి ఆయనకు ఉన్నత స్థానాన్ని కల్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రతిపక్ష హోదాలో తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీపై పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రొడ్డ పృథ్వి రాజ్, రామంచ గోపాల్ రెడ్డి, మర్రి కొండయ్య, ఎలగందుల సుదర్శన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, సింగల్ విండో చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, నాయకులు పడాల సతీష్ గౌడ్, ఎడ్ల సతీష్ కుమార్, శాతరాజు యాదగిరి, అడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, దండబోయిన శేఖర్, పురం అనిల్, మాచర్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి అనుక్షణం భద్రతతో పని చేయాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



గనిలో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుక్షణం ప్రతి ఉద్యోగి భద్రతతో పనిచేయాలని సేఫ్టీ జనరల్ మేనేజర్ కే. గురవయ్య అన్నారు. రామగుండం రీజియన్ జీఎం సేఫ్టీ గా అదనపు బాధ్యత స్వీకరించిన కె.హెచ్.ఎన్. గుప్తా అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి, లాంగ్ వాల్ డెవలప్ మెంట్ భద్రత పై తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. భద్రత పై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చైర్ లిఫ్టింగ్ సిస్టం ను 87 లెవల్ వరకు తనిఖీ చేశారు. గని లో భద్రత పై తీసుకుంటున్న చర్యలు , ప్రణాళికల గురించి ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సందర్భంగా సేఫ్టీ జిఎం మాట్లాడుతూ పని స్థలాలలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రామగుండం జీ.ఎం సేఫ్టీ గా అదనపు బాధ్యతలను స్వీకరించి మొదటి సారి ఏ.ఎల్.పీ గనికి విచ్చేసిన కే. హెచ్.ఎన్. గుప్తా ని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారామం, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కె. జనార్ధన్, ఎస్. ఓ .ఎం. రమేష్ లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి చెక్కు పంపిణి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన బండి రాధ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో,వారి కుటుంబ సభ్యులైన బండి శ్రీనివాస్ కి ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద మంజూరైన 2 లక్షల చెక్కును బ్యాంక్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఖాతాదారుడు,ప్రజలు పీఎం జీవనజ్యోతి పథకాన్ని,జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఆనందరావు,బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్,వి ఎల్ ఈ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈతవనం దగ్ధం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులో ప్రస్తుతం గీస్తున్న ఈత వనాన్ని రాయికల్ కు చెందిన ఓ వ్యక్తి కావాలనే నిప్పంటించి,దగ్ధం కావటానికి కారకుడు అయ్యారని మైతాపూర్ గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎక్సైజ్ సి ఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బత్తిని మహేష్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వ్యక్తి భూమిలో ఉన్న ఈతవనాన్ని గీస్తూ జీవనోపాధి పొందుతున్నామని,గత మూడు రోజుల క్రితం రాయికల్ కు చెందిన ఓ వ్యక్తి అకారణంగా ఈతవనాన్ని దగ్ధం చేయడంతో పాటు,గత 3 రోజుల క్రితం నిచ్చెనలు,ఈత కుండలను ధ్వంసం చేశాడని చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకుంటూ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపి,ఎస్సైలను కలిసిన నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడానికి వచ్చిన పెద్దపల్లి ఏసిపి జి కృష్ణను, ఇటీవల కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి ఓంకార్ యాదవును కాల్వ శ్రీరాంపూర్ పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప పుచ్ఛ అందించి శాలువాలతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఏసీపీని కలిసిన వారిలో నాయకులు రావి సదానందం, పొన్నమనేని దేవేందర్ రావు, ఎండి మునీర్, గాజన వేన సదయ్య, మాదాసి సతీష్, పోచాల సదానందం, మొగిలి సదానందం, సబ్బని రాజమల్లు, సునీల్ రావు,ఎండి రహీం, సాయి కిరణ్ తదితరులున్నారు.

## కొడిమ్యాల తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బడే రాజమణిని ఎస్సై సందీప్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ వారి శాఖలకు సంబంధించిన పలు అంశాల పై ఇరువురు అధికారులు చర్చించారు. గత కొన్ని రోజుల క్రితమే మండలానికి నూతనముగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ జరిగిన బదిలీల పై తహసీల్దార్ గా బడే రాజమణి, ఎస్సై గా సందీప్ భాద్యతలు చేపట్టారు.

## కందికట్కూరు లో తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామంలో తాళ్ళపెల్లి శ్రీధర్ గౌడ్ అనే గీత కార్మికుడికి తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయ్యాలయ్యాయి. శనివారం శ్రీధర్ గౌడ్ సాయంత్రం పూట తాటి చెట్టు పైకి ఎక్కి దిగుతున్న ప్రయత్నం లో మోకు జారి పోవడంతో పై నుండి కింద పడిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. కరీంనగర్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## "జీడ్స్" సేవా పురస్కారాలు పొందిన రాయికల్ మండలవాసులు

**సూర్య, రాయికల్**



జాన్స్ ఇంటిగ్రేటెడ్ రూరల్ దేవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో " జీడ్స్" సేవ పురస్కార్ అవార్డ్స్ - 2024 ప్రదానోత్సవాన్ని మేడిపల్లి మండలం వెంకట్రావుపేటలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాన్ని జీడ్స్ స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మెన్ అంగడి ఆనంద్ జగిత్యాల జిల్లాలో వివిధ రంగాలలో విస్తృత సేవలు అందిస్తున్న 40 మందికి అవార్డులు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా రాయికల్ పట్టణం నుండి కడకుంట్ల జగదీశ్వర్,ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,బూరుగుల రాజేందర్, మొసరపు సంతోష్, మహితాపూర్ గ్రామం నుండి అజారుద్దీన్,గంగుల శ్రీనివాస్,ఆలూరు గ్రామం నుండి మెక్కొండ రాంరెడ్డి,ఎలిపెద్ది మల్లారెడ్డి, నర్సారెడ్డి లు అవార్డు తీసుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

## కన్నుల పండువగా ఆరంభమైన అయ్యప్ప మహోత్సవాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో అపరి శబరిమలగా పేరుగాంచిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పున ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం గణపతి హెూమ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆల అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ,సుధీర్ శర్మ, ఆధ్వర్యంలోని వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య పుణ్యాహవాచనం గణపతి హెూమం యాగశాల ప్రవేశం యజ్ఞ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాయప్ప ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు,చెన్నమనేని హిమవంతరావు, స్థానిక నాయకులు ఎలిగేటి రామకృష్ణ, ఏనుగందుల రమేష్,భరత్ రెడ్డి,నీరటి శ్రీనివాస్,మంగళారపు లక్ష్మీనారాయణ,పుట్కం రాజిరెడ్డి,సింగని రమేష్, వాసరి రవి,ఏనుగు మల్లారెడ్డి,కొల్లూరి వేణు,సాగర్ రావు,కటకం రవి, ఎద్మల జీవన్ రెడ్డి,అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకి జీడ్స్ సేవా పురస్కార్

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడ ఏ శుభకార్యం జరిగినా అందులో మిగిలిన ఆహార పదార్థాలను వృధా చేయకుండా నిరుపేదలకు పంచుతూ, ఆపద సమయంలో రక్తం ఎవరికి అవసరం ఉన్నా రక్త దాతలను సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ప్రాణదాతగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు ను గుర్తించి జీడ్స్ సేవా పురస్కార్ అవార్డ్ ను ప్రధానం చేశారు. జగిత్యాల జిల్లా భీమారం మండలం గోవిందారం గ్రామంలో జీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న సామాజిక సేవకులను గుర్తించి వారికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు,వేములవాడ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి లక్ష్మీ నరసింహారావు ,జీడ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్ పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో పలువురి నేతల చేరిక

**సూర్య, హుజురాబాద్**



కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చరణ్, పోరండ్ల రమేష్, పోరండ్ల అశోక్, చిందం గౌరీ శంకర్, రామచంద్రం, మురళి, పురుషోత్తం, జయశంకర్, సాంబయ్య, రాజేశం, కనుకయ్య, ప్రభాకర్, రాకేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మక్క గద్దె వద్ద కొబ్బరికాయ కొట్టారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు పందిళ్లు వేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు తో పాటు సమ్మక్క జాతర కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన చేపట్టడం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు రావడం పట్ల బీసీ సంఘం హుజురాబాద్ మండల అధ్యక్షుడు తాటిపాముల రాము హర్షం వ్యక్తం చేశారు. కులగణన చేయడం వల్ల బీసీలకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత పెరుగుతుందని, అనేక అవకాశాలు వస్తాయని అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ డైరీనీ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆవిష్కరించారు. శనివారం కలెక్టరేట్ లోని కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా డైరీ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో ఎగ్జిక్యూటివ్‌ల నిజమైన ఫిర్యాదులను పరిష్కరించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఎగ్జిక్యూటివ్‌ల నిజమైన ఫిర్యాదులను పరిష్కరించాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా కు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా (సిఎంఓఎఐ) సంఘం ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఏ.వి.రెడ్డి లు వినతిపత్రం అందచేసారు. సింగరేణి సంస్థ కు ఎటువంటి షరతులు లేకుండా గోదావరి లోయ బొగ్గు క్షేత్రాలలోని అన్ని బొగ్గు బ్లాకులను కేటాయించాలని, బొగ్గు పరిశ్రమకు వనరుల కొరత తో బొగ్గు పరిశ్రమ పనితీరుపై ప్రభావం చూపుతోందని, ఈ సమస్యను దయతో పరిష్కరించాలని, సకాలంలో బకాయిలు చెల్లించకపో వడంతో బొగ్గు పరిశ్రమ అతలాకుతలమైందని తెలిపారు. వనరుల కొరత తో బొగ్గు కంపెనీల విస్తరణ ప్రణాళికలు మరియు కాపెక్స్ ప్రణాళిక లను ప్రభావితం చేస్తుందని, బొగ్గు పరిశ్రమ యొక్క సరైన ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి, క్యాష్-ఎన్-క్యారీ సిస్టమ్ గురించి ఆలోచించాలని కోరారు. బొగ్గులో ఎక్కువ భాగాన్ని విద్యుత్ రంగానికి మళ్లించాలనే



విద్యుత్ రంగం ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని బొగ్గు పిఎస్‌యులకు బొగ్గు ఇవ్వకపోవడం వల్ల నియంత్రణేతర రంగం వాటికి దూరమవు తోందని, మీకు తెలిసినట్లుగా నియంత్రణ లేని రంగానికి బొగ్గు అమ్మకం ధర ఎక్కువగా ఉంటుం దని, తద్వారా బొగ్గు రంగం లాభదాయకత ప్రభావితమవుతుందని మరియు పవర్ ప్లాంట్లు తక్కువగా ఉన్న కాలంలో ప్రభుత్వ పిఎస్ యు ల నుండి బొగ్గును ఎత్తివేయడానికి విద్యుత్ యేతర రంగం కూడా ముందుకు రావడం లేదని తెలిపారు. ఎగ్జిక్యూటివ్‌లకు పే అప్‌గ్రేడేషన్ కి సంబంధించి 3వ పిఆర్‌సిని అమలు చేసిన తేదీ నుండి సమానంగా పే స్కేల్‌లను స్వీకరించడం ద్వారా "పే అప్-గ్రేడేషన్" ద్వారా "పే అప్‌గ్రేడేషన్" ద్వారా మెరుస్తున్న "పే అసమానతను" తొలగించడానికి పరిస్థితి యొక్క ఆవశ్యకత నిర్వహణకు తక్షణ దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఓఎన్ జిసి,బిహెచ్‌ఈఎల్,గైల్ వంటి మహారత్న కంపెనీలతో పాటు అదనపు ఇంక్రిమెంట్లు/ వ్యక్తిగత వేతనం ఇవ్వాలని కోరారు. పెర్క్‌లు మరియు అలవెన్సులకు సంబంధించి కోల్ ఫీల్డ్ ఏరియాల్లో పోస్ట్ చేయబడిన వారికి కోల్ ఫీల్డ్ అలవెన్స్‌ని కొనసాగించడానికి మరియు ఎగ్జిక్యూటివ్‌లకు చట్టబద్ధమైన పోస్ట్‌లు మరియు ఇతర అలవెన్స్‌లను కలిగి ఉన్న వారికి ఛార్జ్ అలవెన్స్ 2017వ సంవత్సరం నుండి నిలిపివేయబడిందని, వేతన క్రమరాహిత్యం కి సంబంధించిన వేతన సవరణ (5 సంవత్సరాలు %ఒ% 10 సంవత్సరాలు) వేర్వేరు కాలానుగుణంగా పని చేస్తున్న నాన్-ఎగ్జిక్యూటివ్‌లు మరియు ఎగ్జిక్యూటివ్‌ల మధ్య వేతన క్రమరాహిత్యాన్ని పరిష్కరించాలని, ఇప్పటికే ఉన్న పెన్షన్ స్కీమ్ (వన్ గ్రేడ్ - వన్ పెన్షన్) యొక్క సవరణలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు.

## సింగరేణి ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయి

**-కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా అన్నారు. సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాంగణంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా, సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరాం, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్), జి.వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఏఐటియుసి అధ్యక్షుడు సీతారామయ్య, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, జిఎం(కో-ఆర్డినేషన్) ఎం.సురేష్ లు శ్రీరాంపూర్ ఏరియాలో ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉపరితల బొగ్గు గని ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం శ్రీరాంపూర్ సింగరేణి ఉపరితల గని ఆవరణలో ఏర్పాటు చేసిన సింగరేణి ఎకో పార్క్ పనులను ప్రారంభించారు. సింగరేణి సంస్థలో సింగరేణి పై ఆధారపడి చాలా మంది నివాసిస్తున్నారని, ఆహ్లాదాన్ని పంచేందుకు సింగరేణి ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా అన్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేసుకునేందుకు పార్కులో అన్ని ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని, దేశంలో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని సోలార్, జల విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ ఏడాదిలోపు ఇకో పార్కు శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికులకు ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. ఇకో పార్క్ లో ముఖ్య అతిథులు మొక్కలను నాటి పర్యవరణానికి మొక్కలు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు. అలాగే ఉపరితల గని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాని ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి కొడిమ్యాల తహసీల్దార్ రాజమణి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని తహసీల్దార్ కార్యాలయం లో శనివారం రోజు తహసీల్దార్ బడే రాజమణి సూర్య పత్రిక తో ప్రత్యేకంగ మాట్లాడారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కొడిమ్యాల మండల ప్రజలు ప్రతి సోమవారం రోజు జరిగే ప్రజా వాని కార్యక్రమం ను వినియోగించుకోవాలి అని తెలిపారు.మండలం లోని ప్రతి ప్రభుత్వశాఖల అదికారులు ప్రజా వాని కార్యక్రమం లో తప్పకుండా హాజరు కావాలని సూచించారు. మండల ప్రజలు తమ సమస్యల పై ధరకాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ నుండి అదికారులు అందుబాటులొ ఉంటారని ప్రజా వాని కార్యక్రమం లో వచ్చిన ధరకాస్తులను పరిశీలించి మండల స్తాయిలో తమ పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని, తమ పరిధిలో లేని వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని తెలిపారు. ప్రజా వాని కార్యక్రమం ను మండల స్తాయిలో పూర్తి స్థాయిలో అందుబాటులొ ఉండి అమలు చేస్తామని దీనికి మండలం లోని ప్రతి ఒక్క శాఖ అదికారులు సహకరించాలని కోరారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పనిచేసి వేములవాడ మండలంలోని తిప్పాపూర్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన ప్రధానోపా ధ్యాయులు బోయినపల్లి తిరుపతి గణిత శాస్త్ర బోధకులు వేణుగోపాల్ వేములవాడ మండలం చీర్లవంచ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన సందర్భంగా వారిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుఅలాగే ప్రజాప్రతి నిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వక్తలు వారి సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని స్మరిస్తూ ఒక్కింత ఉద్వేగానికి గురయ్యారు విద్యార్థులు బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీ అనివార్యమే అని ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని వారు ఎక్కడ పని చేసిన వారి సేవలు జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని,పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని, కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రగతికి విశేష కృషి చేసిన వారి సేవలు మరువరాని వని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను వారు అధిరోహించాలని, తమ విద్యాబోధన ద్వారా మరింత మంది విద్యార్థులకు సేవలు అందించాలని పేర్కొన్నారు అనంతరం పాఠశాల విద్యార్థుల గోరుముద్ద కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు బోయినపల్లి తిరుపతి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, విద్యా కమిటీ చైర్మన్ పిట్టల బాబు, సింగిల్ విండో చైర్మన్ తిప్పిన శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్ ,చిర్రం తిరుపతి, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కార్మికుని ఫోన్ కు స్పందించిన సిఅండ్ఎండి బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఒక సాధారణ కార్మికుడు అర్ధరాత్రి సింగరేణి సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ ఫోన్ చేసి నాకు సమస్య ఉంది అని చెప్పగానే వెంటనే స్పందించారు. అక్కడి అధికారి తో నేరుగా ఫోన్ లో మాట్లాడిన ఆ సమస్య ని 10 నిమిషాల వ్యవధి లో పరిష్కరించిన మహానుభావుడు సిఅండ్ఎండి ఎన్. బలరాం నాయక్ అని కార్మికులు కొనియాడుతున్నారు.

**సమయం అర్ధరాత్రి 12.00 గంటలు దాటింది...**

సరిగ్గా అర్ధరాత్రి 12.00 గంటలకు సమయానికి ఫోన్ రింగ్ అయింది..పేరు ఫోన్ లో సేవ్ అయ్యి లేదు..వెంటనే ఫోన్ లిఫ్ట్ చేసి హలో ఎవరు అని చెప్పడం జరిగింది. వెంటనే సార్ సార్ మాది రామగుండం సార్..ఇప్పుడు ఏరియా ఆసుపత్రికి వచ్చాము అని చెప్పి వాళ్ళ సమస్యని సిఅండ్ఎండి బలరాం నాయక్ కి చెప్పడం జరిగింది.. అది మొత్తం విన్న ఆ అధికారి వెంటనే అక్కడ సంబంధించిన సంబంధిత అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. అంత పెద్ద అధికారి అర్ధరాత్రి ఫోన్ చేసి మాట్లాడడంతో అక్కడ ఉన్న స్టాఫ్ అందరూ ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు.. వెంటనే ఆ బాధిత కుటుంబాలను ఆసుపత్రిలో చేర్చుకొని మెరుగైన చికిత్స అందించారు.. ఈ సందర్భంగా భాదిత కార్మికుడు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇన్ని సంవత్సరాల నా సర్వీస్ లో ఇలాంటి అధికారిని నేను ఎప్పుడు చూడలేదని, సాధారణంగా మనం తెలియని నెంబర్ ఎవరిదైన వస్తే లిఫ్ట్ చేయం. అలాంటిది తను సింగరేణి సంస్థ సీఎండీ గా ఉన్నత పదవిలో ఉంటూ ఒక సాధారణ కార్మికుడు అర్ధ రాత్రి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి వారి సమస్యలను తీరుస్తున్న ఆ మహానుభావుడు మన సింగరేణి లో ఉండడం మన అందరి అదృష్టం అని వాపోతున్నారు..

## అక్రమంగ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న కొడిమ్యాల ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**

అక్రమ ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్న ఎస్సై సందీప్ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శనివారం రోజు ఉదయం ఆరు గంటల సమయం లో ఎస్సై సందీప్ అతని సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమముగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగ ఎస్సై సందీప్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమముగా ఇసుక ను తరకించినట్లయితే అట్టి వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ను కలిసిన ఆసంపెల్లి

**సూర్య-గోదావరిఖని:**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఇదివరకే కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్న ఆసంపెల్లి శ్రీనివాస్ అలియాస్ వాసు శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ కేంద్రమంత్రి దీపా దాస్‌మున్షీ కలిసి తనకు అవకాశం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీ భవన్ లో దీపా దాస్‌మున్షీ ని కలిసిన వాసు పెద్దపల్లి లోక్ సభ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో దళితుల్లో తమ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారని, తనకు అవకాశం ఇస్తే తమ సామాజిక వర్గానికి చెందిన వారు గెలిపించుకుంటారనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని ఆమెకు వివరించారు. దీనిపై స్పందించిన దీపా దాస్‌మున్షీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని పరిస్థితులను పార్టీ హై కమాండ్ కు వివరించి గెలిచే వారికే అవకాశం ఇస్తామని, ఏటువంటి పైరవీలు, ప్రలోభాలకు, బంధు ప్రీతికీ కాంగ్రెస్ పార్టీలో చోటు ఉండదని ఆమె స్పష్టం చేసినట్లు వాసు తెలిపారు.

## కవితకు బీసీ గణనపై మాట్లాడే హక్కు లేదు

**సూర్య, కోరుట్ల టౌన్**



గతంలో 10 సంవత్సరాలు మీరు మీ పార్టీ మీ ప్రభుత్వం ఎప్పుడైనా బీసీల గురించి ఆలోచన చేసారా, ఓ పక్క బీసీ బంధువు అని బీసీల మోచేతిలకు బెల్లం పెట్టినట్టుగా బీసీలను హేళన చేసే విధంగా ఏమ్మెల్సీ కవిత మాట్లాడడం విడ్డురమని మున్నూరు కాపు రైతు విబాగం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్ని వనరులు కావాలి బడ్జెట్లో ఎంత కేటాయిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని లెక్కలు తీసారా అని ప్రశ్నించారు. శాసనసభ అంటేనే శాసనాలు చేసేటటువంటి సభ శాసనసభలో ఒకసారి చర్చకు వచ్చిందంటేనే రాజ్యాంగబద్ధంగా చర్చ జరిగినట్టు కానీ మీరు శాసనసభను మీ ప్రభుత్వ లో ఒక మీటింగ్ హాల్ గా మాట్లాడారా అని, తెలంగాణ ప్రజానీకంతలదించుకునెలా ఉంది ఇప్పటికైనా మీరు మీ పార్టీలో ఉన్న మీ భజనపరులు దొర అహంకారం దురాహంకారం వదిలి బీసీలకు మంచి జరిగే బీసీ జన గణన సజావుగా జరగడానికి సహకరించాలని సత్యనారాయణ గారు కోరారు.

## కవిత కు బిసి గణన పై మాట్లాడే హక్కు లేదు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ**

**సూర్య - కథలాపూర్**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు బీసీ గణన పై మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మున్నూరు కాపు రైతు విభాగం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ అన్నారు.శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీ ప్రభుత్వం ఎపుడైనా బీసి ల గురించి పట్టించుకోలేరని, బిసి బందు అని బీసి లను హేళన చేశారని ఆరోపించారు. బిసి లొ ఎన్ని కులాలు ఉన్నాయి,వారి జనాభా ఎంత ఉంది అని ఆలోచన చేయలేరు గాని ఇవుడు బీసి లకు న్యాయం చేయాలనీ మోసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. కొత్త ఏర్పాటైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసి బిల్లును అసెంబ్లీలో పెట్టగానే దానికి సహకరించక కాంగ్రెస్ ను విమర్శించడం, దానికి చట్టభద్దత లేదనడం హాస్య స్పదమని అన్నారు. తెలంగాణ ప్రజలు తల దించుకునేలా ప్రభుత్వం ను పాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, నీతులు మాని ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు శనివారం నగరంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఇక్కడి ప్రకారం చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ హాజరై బారీ కేక్ ను కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసి నిరుపేద విద్యార్థులకు పాకెట్ మనీ అందజేసి వివిధ ఆశ్రమాల్లో ఉన్న పిల్లలకు భోజనం అందించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాం మండలం విలేజ్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంపెల్లి ఎల్లమ్మకు నూతన గృహాన్ని చందర్ బహుకరించారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతిగడపకు సంక్షేమ పథకాలు చేరాయని అనడంలో ఏటువంటి అతిశయోక్తి లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేసిఆర్ అహొరాత్రులు శ్రమించారని, నీళ్లు, నిధులు నియామకాల తో తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో ఉందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,



డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జెడ్పిటీసీ సభ్యులు ఆముల నారాయణ, కార్పోరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, రమణ రెడ్డి కల్వచర్ల కృష్ణవేణీ, నాయకులు నడిపెల్లి మురళిధర్ రావు, నూతి తిరుపతి, పీచర శ్రీనివాసరావు, ఆడప శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, సింహచలం రత్నకర్, జాహిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగ కేసీఅర్ జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేండల కేంద్రము లో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన%శీ% సందర్భంగా మండల కేంద్రము లోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లోవారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారాసపార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్ ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రసాద్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు మేన్నేని రాజనర్సింగా రావు,ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, ఎంపీటీసీలు బసనవేణి మహేష్, సామల లక్ష్మణ్ ,కోఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, రైతు ,సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్,పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, %ంఎ% సెల్ అధ్యక్షుడు నేరెళ్ళ మహేష్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండు రాజ్ కుమార్,నాయకులు అంకం రాజేశం,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, పర్లపల్లి ప్రభుదాస్, భాస్కర్,తిరుమలేష్,సరిపెల్లి రత్నాకర్,బైరి వెంకటి, కాయిత రాజు,కోలకానిసత్యం, దీకొండ చంద్రశేఖర్,లింగంపల్లి నరేంధర్ ,పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను శనివారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ ఆవరణలో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు కెసిఆర్ అని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సనుగుల సింగిల్ విండో చైర్మన్ జలగం కిసాన్ రావు కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చందుర్తికి చేరిన గోదావరి జలాలు

**సూర్యచందుర్తి**



ఏసంగి సాగునీటి సరఫరాలో భాగంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గోదావరి జలాలు శనివారం రోజున మండలంలోని నర్సింగాపూర్ అశిరెడ్డి పల్లె రామన్నపేట చందుర్తి గ్రామాల నుండి గోదావరి నీళ్లు మల్యాల గ్రామంలో నిర్మించిన దొరవు చెరువు కు చేరడంతో మండల రైతులు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రామన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమరాజు కనకరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఇక్కడి సాగునీటి అవసరాల గురించి వేములవాడ నియోజకవర్గ సభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాసు తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి అలాగే ఎమ్మెల్యే సహకారంతో ఎల్లంపల్లి నీళ్లు విడుదల చేసి రైతులకు అండగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ పార్టీలోకి ముత్తారం సింగిల్ విండో డైరెక్టర్ అల్లం నిర్మల పాపయ్య శనివారం చేరగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సింగిల్ విండో డైరెక్టర్ నిర్మల పాపయ్య, అల్లం రాజయ్య, అల్లం రాజేశం, ముత్తారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జబ్బర్ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పై నమ్మకంతోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగల్ విండో డైరెక్టర్లు, టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూదరి సర్వేష్ గౌడ్, గుజ్జ గోపాల్ రావు, బుచ్చారావు, యూత్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలి

**- ప్రత్యేకాధికారి ఆనంద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ పథకాలను సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ప్రత్యేక అధికారి ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో దళితబంధు లబ్ధిదారుల వ్యాపార సంస్థలను తనిఖీ చేసినారు. దళిత బంధు పథకం క్రింద మంజూరైన మొబైల్ టిఫిన్ సెంటర్, చెప్పుల దుకాణం, లేడీస్ ఎంపోరియం ల వ్యాపారం చేస్తున్న లబ్ధిదారుల యూనిట్లను ఆయన పరిశీలించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల వారికోసం దళిత బంధు పథకం ప్రవేశ పెట్టిన పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని కోరారు. వారి వ్యాపారం, ఇప్పటివరకు సంపాదించిన మొత్తం, భవిష్యత్ వ్యాపార వృద్ధి తదితర అంశాలపై ఆయన లబ్ధిదారులతో చర్చించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ)గా కే.హెచ్.ఎన్. గుప్తా కు అదనపు బాధ్యతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎంగా పనిచేస్తున్న కందుకూరి హరి నారాయణ గుప్తా (కే.హెచ్.ఎన్. గుప్తా) కు ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ)గా అదనపు భాధ్యతలను యాజమాన్యం అప్పగించింది. బెల్లంపల్లి రీజియన్, ఆర్జీ రీజియన్ లకు సేఫ్టీ జీఎంగా కందుకూరి హరి నారాయణ గుప్తా (కే.హెచ్.ఎన్. గుప్తా) వ్యవహరించనున్నారు.

## కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి

**- అత్యధిక ఉత్పత్తి సాధించిన ఓసీపీ-1 ప్రాజెక్ట్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1 ప్రాజెక్ట్ శుక్రవారం రోజున 10500 టన్నులకు గాను 15,050 టన్నులు ఉత్పత్తి చేసి అత్యధిక ఉత్పత్తి చేయడం జరిగిందని ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు మరియు సూపర్వైజర్లు, ఉద్యోగులను ప్రోత్సహించడం మరియు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా అత్యధిక ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తి లో ఈ ఘనత సాదించేందుకు దోహదపడిన మరియు కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ మరియు ఉద్యోగులను, సూపర్వైసర్ లను, అధికారులను, దీనికి సహకరించిన, యూనియన్లను జిఎం నరేంద్ర సుధాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ మన కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

## భూ నిర్వాసితులతో ఎమ్మార్వో చర్చలు విఫలం

**- సంతకాలకు నిరాకరించిన రైతులు**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో ఎన్ హెచ్ 163 జాతీయ రహదారి కింద భూములు పోయే రైతులతో ముత్తారం తహసీల్దార్ సుమన్ చర్చలు జరపగా విఫలమైనట్టు తెలిపారు. సంతకాలు చేయుటకు రైతులు నిరాకరించారు. జూన్ 2023 నాడు రైతులకు ఇచ్చిన సర్వేలో భాగంగా భూములు కోల్పోయిన రైతులు కొన్ని సమస్యలు లేవనెత్తారు. అప్లికేషన్స్ పెట్టుకున్నారు. బోర్లు, మోటార్ బావులు, చెట్లు అధికారికంగా చూపించలేదని, మోక మీద పోయిన భూమిని సవరించాలని, బావులు, చెట్లు రోడ్డు కింద పోయిన వాటిని అధికారుల పేపర్లలో తక్కువ చూపించారని, జూన్ 2023న కోరారు. ఆ సమస్యలను పరిష్కరించకుండా శనివారం ముత్తారం తహసిల్దార్ మరొకసారి రైతులతో ఒప్పంద సంతకాలు చేపిచ్చుటకు సభ ఏర్పాటు చేయగా రైతులు పాత సమస్యలు తీర్చలేదని మళ్లీ పాత కథలాగే మోక మీది భూమిని, మోటార్ బావులు, బోర్లు, చెట్లు లెక్కించకుండా పాత లిస్టు నే చదువుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూములు సరిచేసి, బావులు, బోర్లు, చెట్లు లెక్కించిన తర్వాతానే పేపర్ పై సంతకాలు చేస్తామని ప్రజలు సభలో నుంచి లేచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ యాదవ్, తహసిల్దార్ సుమన్, డిఐ, ముత్తారం మండల సర్వేయర్ లలిత, ఆర్ఐ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకు ంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్క రించుకొని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ ఆధ్వర్యంలో అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఅర్ పుట్టిన రోజు సందర్భంగా రక్త దానం చేసిన బండపల్లి అంజన్ కుమార్

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ అభివృద్ధి ప్రాదాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని , మెగా రక్తదాన శిబిరాన్ని కరీంనగర్ బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహించడం జరిగినది. స్వరాష్ట్రాన్ని సాధించిన , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రాధాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా , సాయి హర్షిని ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్ రక్తదానం చేయడం జరిగినది.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కొండగట్టు ఆంజనేయ దేవుని ఆశీస్సులతో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికి సేవ చేసే భాగ్యం, కల్పించాలని. చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు జలగం వెంకట్, మాదిగ విద్యార్థి సంఘం నాయకులు సందీప్, స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు బండపల్లి దేవిడ్, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగినది..

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



మండేపెల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత, తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్లీ తెలంగాణ కు ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు వలకొండ వేణుగోపాలరావు,ఘనప శివజ్యోతి,కొయ్యడా రమేష్, ఎంపీటీసీలు,మాజీ ఉపసర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.